# నేటిధాత్రి
నిష్పక్షపాతమైన వార్తల నిజరూపం
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

శనివారం 29-06-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 75 రూ॥ 6.00





# తుడా చైర్మన్ ఇస్తే తిరుపతిని తీర్చిదిద్దుతా
## "అనిమిని రవి నాయుడు"

## తిరుపతిని గొప్పగా తీర్చిదిద్దాలన్నదే తన లక్ష్యమంటున్న యువ నాయుడు

**తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర తెలుగు యువత కార్యక్రమాల కో-ఆర్డినేటర్ "అనిమిని రవినాయకుడు" "నేటిధాత్రి ఎడిటర్" కట్టా రాఘువేంద్రరావుతో పంచుకున్న విషయాలు ఆయన మాటల్లోనే....**





- ఏపిలోనే తిరుపతి నెంబర్ వన్ చేస్తా.
- తిరుపతి పట్టణం సుందరీకరిస్తా.
- అంతర్జాతీయ నగరం సరసన నిలబెడతా!
- తెలుగు దేశం పార్టీ అంటే నాకు ప్రాణం.
- సీఎం. చంద్రబాబు నాయుడు రాజకీయ దైవం.
- మంత్రి లోకేష్ నాయకత్వం ఇష్టం.
- పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తా.
- లోకేష్ పాదయాత్రకు సమన్వయ కర్తగా పని చేశా.
- 150 మంది వాలంటీర్లతో పాదయాత్రను సమన్వయం చేశా.
- వైసిపి నిర్బంధాలను ఎదుర్కొన్నాను.
- 18 నెలల పాటు లోకేష్ పాదయాత్రలో కొనసాగా.
- 57 కేసులు నమోదు చేశారు.
- అడుగడుగునా అడ్డుకున్నారు.
- వైసిపి నేతలు భయపెట్టారు. బెదిరించారు.
- ఆర్థిక మూలాలు దెబ్బ తీశారు.
- అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేశారు.
- ఎన్ని రకాలుగా వేధించాలో అన్నీ చేశారు.
- నేను అదరలేదు...బెదరలేదు.
- తెలుగుదేశం జెండా వీడలేదు.
- ఎక్కడికీ పారిపోలేదు.
- తెగించి నిలబడ్డాను.
- **పార్టీ కోసం ప్రాణాలు పణంగా పెట్టాను.**

12లో








చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

# తుడా ఛైర్మన్ ఇస్తే తిరుపతిని తీర్చిదిద్దుతా



"అనిమిని రవి నాయుడు"

## తిరుపతిని గొప్పగా తీర్చిదిద్దాలన్నదే తన లక్ష్యమంటున్న యువ నాయుడు

తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర తెలుగు యువత కార్యక్రమాల కో-ఆర్డినేటర్ "అనిమిని రవినాయకుడు" "నేటిధాత్రి ఎడిటర్" కట్టా రాఘవేంద్రరావుతో పంచుకున్న విషయాలు ఆయన మాటల్లోనే....









తెలుగు దేశం పార్టీ అంటే నాప్రాణం
నేను అదరలేదు...బెదరలేదు
తెలుగు దేశం జెండా వీడలేదు
పోటరాంతో ముందుకు సాగిన వాడిని నేను



# అభివృద్ధే నా లక్ష్యం


































నేటిధాత్రి
TELUGU DAILY
వసంతాల అక్షరోద్యమం
20 YEARS ANNIVERSARY
శనివారం 29-06-2024 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 75 రూ॥ 6.00


# నేడు కొండగట్టుకు డిప్యూటీ సీఎం పవన్

## పవన్ కళ్యాణ్ రాకతో భారీగా ఏర్పాట్లు



**హైదరాబాద్,నేటిధాత్రి:**
జనసేన చీఫ్, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శనివారం జగిత్యాల జిల్లాలోని కొండగట్టు పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోనున్నారు. దీంతో పవన్ కళ్యాణ్ పర్యటన నేపథ్యంలో పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ మేరకు ఏపీ పోలీసులు పవన్ పర్యటన షెడ్యూల్‌ను విడుదల చేశారు. వారాహి అమ్మవారి దీక్షలో పవన్ కళ్యాణ్.. శనివారం ఉదయం 7 గంటలకు మాదాపూర్‌లోని తన నివాసం నుంచి రోడ్డు మార్గంలో కొండగట్టుకు బయల్దేరనున్నారు. ఉదయం 11 గంటలకు కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి ఆయన చేరుకోనున్నారు. గంటన్నర పాటు కొండగట్టు పుణ్యక్షేత్రంలో పవన్ గడపనున్నారు. ఆంజనేయస్వామికి పవన్ ప్రత్యేక పూజలు చేయనున్నారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు కొండగట్టు నుంచి మాదాపూర్‌కు రోడ్డు మార్గంలో తిరిగి రానున్నారు. సాయంత్రం 4.30కు మాదాపూర్ చేరుకోనున్నారు. శనివారం రాత్రికి హైదరాబాద్‌లోనే డిప్యూటీ సీఎం పవన్ బస చేయనున్నారు.

# కేసీఆర్ చేసిన తప్పులు మేం చేయం

## రైతు రుణమాఫీ ప్రథమ లక్ష్యం.



- తెలంగాణా రాష్ట్రానికి 7 లక్షల కోట్లకు పైగా అప్పులు
- వాటి వడ్డీ ఏమాత్రం తగ్గినా ప్రతి ఏటా రూ.1000 కోట్ల వరకు ప్రభుత్వానికి ఆదా
- సామాజిక సమీకరణాలు దృష్టిలో ఉంచుకుని కొత్త పీసీసీ చీఫ్ డిసైడ్ చేస్తాం
- తెలంగాణలో కరెంట్ కోతలు లేవు.. సరిపడ విద్యుత్‌ను కొంటున్నాం
- ఫ్రీ బస్ పథకం వల్ల తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ పెరిగింది.
- ఢిల్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి షాకింగ్ కామెంట్స్

## రుణమాఫీపై 4 రోజుల్లో మార్గ నిర్దేశకాలు విడుదల చేస్తాం.

**ఢిల్లీ,నేటిధాత్రి:**
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన తప్పులు, తాము చేయమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణా రాష్ట్రానికి 7 లక్షల కోట్లకు పైగా అప్పులున్నాయని చెప్పారు. ఢిల్లీ వేదికగా సీఎం రేవంత్ ఈరోజు(శుక్రవారం) మీడియాతో మాట్లాడారు. వాటి వడ్డీ ఏమాత్రం తగ్గినా ప్రతి ఏటా రూ.1000 కోట్ల వరకు ప్రభుత్వానికి ఆదా అవుతుందని చెప్పారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పోస్టింగ్స్‌లో రూల్స్ బ్రేక్ చేయదలుచుకోలేదని అన్నారు. కొత్త పీసీసీ చీఫ్ నియామకం, సామాజిక సమీకరణాలు దృష్టిలో ఉంచుకుని హై కమాండ్ డిసైడ్ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.

### రుణమాఫీపై కీలక ప్రకటన

"కాంగ్రెస్ బీ ఫామ్ మీద గెలిచిన వారికి మాత్రమే పదవులు వచ్చాయి. పీసీసీ చీఫ్‌గా రెండు ఎన్నికలు పూర్తి చేశా. జూలై 7 తో మూడేళ్లు పీసీసీ పూర్తి కానుంది. పీసీసీ , కేబినెట్ విస్తరణ నిర్ణయాలు ఒకే సారి ఫైనల్ అవుతాయి. తెలంగాణలో కరెంట్ కోతలు లేవు.. సరిపడ విద్యుత్‌ను కొంటున్నాం. పంట రుణాల మాఫీకి రూ. రెండు లక్షలు పరిమితం చేస్తాం. రేషన్ కార్డ్ కుటుంబ గుర్తింపు కోసం మాత్రమే. రుణమాఫీపై 4 రోజుల్లో మార్గ నిర్దేశాకాలు విడుదల చేస్తాం. రాష్ట్రంలో విద్యుత్ కొరతలు లేవు , కంపెనీలో మెయింటెనెన్స్ తప్పు. ప్రతి ఏడాది జరిగే చెకింగ్ ప్రాసెస్ జరగకపోవడమే లేకనే రాష్ట్రంలో విద్యుత్ కోతలు. వాస్తవాలకు అనుగుణంగా మాత్రమే బడ్జెట్ ఉండాలని అధికారులకు స్పష్టంగా చెప్పాం. అంచనాలకు మించి ఊహాజనిత లెక్కలు వద్దని అధికారులను సూచించామని" సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

### ఆర్టీసీ లాభాలతో నడుస్తున్నాయి..

"గత ప్రభుత్వం హయాంలో బడ్జెట్ విషయంలో అలాంటి తప్పులు ఏమి చేయదు. కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ వస్తుంది. ఫ్రీ బస్ పథకం వల్ల తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ పెరిగింది. ప్రభుత్వం 300 కోట్లు చెల్లిస్తూ వస్తోంది.. ఆర్టీసీ నిర్వహణలో వచ్చే నష్టాలు తగ్గిపోయాయి. గత అప్పులతో సంబంధం లేకుండా చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆర్టీసీ లాభాలతో నడుస్తున్నాయి. రాష్ట్ర ఖజానాకు భారం ఉన్న సంక్షేమంపై దృష్టి పెడుతున్నా. రైతు రుణమాఫీ ప్రథమ లక్ష్యం. మిగిలిన అంశాలు పైన దృష్టి తర్వాత పెడతాం" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఢిల్లీలోనే సీఎం రేవంత్

## వరంగల్ పర్యటన వాయిదా

**హైదరాబాద్,నేటిధాత్రి:**
సిఎం రేవంత్‌రెడి వరంగల్ పర్యటన వాయిదా పడింది. తొలుత శుక్రవారమే ఆయన పర్యట న ఖరారైన ప్పటికీ దానిని వాయిదా వేసుకున్నారు. ఢిల్లీలో అధిష్ఠానం పెద్దలతో పిసిసి చీఫ్ ఎంపికపై చర్చలు కొనసాగుతున్న నేపథ్యంలో శుక్రవారం కూడా ఆయన అక్కడే ఉండాల్సి వచ్చింది. మరో వైపు వరంగల్ పర్యటనలో స్మార్ట్ సిటీ ప్రాజెక్టు, అండర్ గ్రౌండ్ సిస్టం, ఔటర్ రింగ్ రోడ్డు, మామునూరు ఎయిర్‌పోర్టు తదితర అభివృద్ధి పనులపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించాలని భావించారు. ఢిల్లీలో బిజీగా ఉండడంతో ఆయన రాష్ట్రానికి రాలేక పోయారు. బహుశా శుక్రవారం సాయంత్రానికి చేరుకోవచ్చని అంటున్నారు.

# కేసీఆర్ కృషి వల్లే

## రైతుల చిరకాల వాంఛ నెరవేరింది



సీతారామ ప్రాజెక్టు ట్రయల్‌రన్ సక్సెస్.. కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రైతులు

**ఖమ్మం,నేటిధాత్రి:**
ఉమ్మడి ఖమ్మం జిల్లా వరప్రదాయిని సీతారామ ప్రాజెక్టు ట్రయల్ రన్ విజయవంతం కావడంతో.. జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నేతలు, రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో ఎంతో కృషి చేసిన బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి బీఆర్ఎస్ నేతలు, రైతులు పాలాభిషేకం చేశారు. కేసీఆర్ కృషి వల్లే ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతుల చిరకాల వాంఛ నెరవేరిందన్నారు రైతులు. ప్రాజెక్టు వద్ద జై కేసీఆర్.. జై తెలంగాణ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు అన్నదాతలు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు 'సీతారామ' పేరిట గోదావరిపై ఎత్తిపోతల పథకానికి 2016 ఫిబ్రవరి 16న శ్రీకారం చుట్టారు. భద్రాద్రి జిల్లా అశ్వాపురం మండలంలో రూ.17 వేల కోట్ల అంచనాలతో 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే బృహత్తర సాగునీటి పథకాన్ని చేపట్టారు. 2016 ఫిబ్రవరి 18న జీవో నెంబర్ 72 ద్వారా రూ.7,926 కోట్ల నిధులను మంజూరు చేసింది. తర్వాత దశల వారీగా నిధులు మంజూరు చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు మహబూబాబాద్ జిల్లాకు కూడా నీరందించేందుకు పనులు చేపట్టింది. మూడు జిల్లాల్లో కలిపి మొత్తంగా 6,74,387 ఎకరాలను సాగులోకి తెచ్చేందుకు శ్రమించింది. ట్రయల్ రన్ తరువాయి అనే సమయంలో అసెంబ్లీ ఎన్నికలు రావడంతో పనులు నిలిచిపోయాయి.

ఆరు నెలల క్రితం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని తన గొప్పగా చెప్పుకుంటున్నది. గురువారం జిల్లాకు వచ్చిన నలుగురు మంత్రులు.. కనీసం వ్యూ పాయింట్ నుంచి కూడా ప్రాజెక్టును పరిశీలించలేదు. కేవలం సీతమ్మబరాజ్‌ను, కాలువను పరిశీలించి వెళ్లారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం బీజీ కొత్తూరు వద్ద నిర్మించిన పంప్‌హౌస్ ట్రయల్ రన్‌ను గురువారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. సంబంధిత శాఖల అధికారులతో కలిసి నిర్వహించారు. కుమ్మరిగూడెం వద్ద నుంచి తొమ్మిది కిలోమీటర్లు గ్రావిటీ ద్వారా బీజీ కొత్తూరు పంప్‌హౌస్ వరకు చేరనున్న గోదావరి జలాలు ఎత్తిపోతల ద్వారా ఒక్కసారిగా పరవళ్లు తొక్కాయి.



# ఉపాధ్యాయులను నియమించండి

## మెదక్ జిల్లాలో రోడ్డెక్కిన విద్యార్థులు

**మెదక్ ,నేటిధాత్రి:**
మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం పరిధిలోని శాలిపేట ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని విద్యార్థులు పేర్కొన్నారు. విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా కొత్తగా ఉపాధ్యాయులను నియమించండంటూ విద్యార్థులు రోడ్డెక్కి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రోడ్డుపైనే వంటావార్పు చేస్తూ నిరసనలు తెలిపారు. ఉపాధ్యాయులను నియమించే వరకు రోడ్డుపైనే తమ నిరసన కొనసాగుతుందని విద్యార్థులు తేల్చిచెప్పారు.

శాలిపేట ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ఇద్దరు మాత్రమే స్కూల్ అసిస్టెంట్లు ఉన్నారు. అయితే విద్యార్థుల సంఖ్యకు సరిపడా ఉపాధ్యాయులు లేరని వెంటనే ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకొని తమకు ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు విద్యాబోధన సక్రమంగా కొనసాగేటట్టు చూడాలని వారి తల్లిదండ్రులు కోరారు. గవలపల్లి %-% రామాయంపేట రోడ్డుపై విద్యార్థులు బైఠాయించారు. టీచర్లు కావాలని ప్లకార్డులు ప్రదర్శించి నిరసనలు తెలిపారు.

# సమస్యలు పరిష్కరించాలి

## పాఠశాల విద్యాశాఖ ఆఫీస్‌ను ముట్టడించిన ఏబీవీపీ

**హైదరాబాద్,నేటిధాత్రి:**
ఏండ్ల తరబడి ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ హైదరాబాద్‌లోని పాఠశాల విద్యాశాఖ కార్యాలయాన్ని విద్యార్థులు ముట్టడించారు. ఎన్నిసార్లు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, సమస్యలపైన నిత్యం అధికారులకు వినతి పత్రాలు అందజేసినప్పటికీ పట్టించుకోవడంలేదు ఏబీవీపీ (%బాదీవూ%) ఆధ్వర్యంలో ధర్నాకు దిగారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఒకవైపు ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు లేక, సరిపడా ఉపాధ్యాయులు లేక నానా అవస్థలు పడుతున్నారని, మరోవైపు ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలలు లక్షలకు లక్షలు ఫీజులు దండుకుంటున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# దొంగలతో కలిసేటోళ్ల గురించి బాధలేదు

## రాష్ట్రం సాధించిన మనకు గిదో లెక్కనా..? : కేసీఆర్



- బీఆర్ఎస్ శ్రేణులకు ప్రస్తుత పరిస్థితులు ఒక లెక్క కాదు.
- ఒకరు పోతే 10 మంది నాయకులను పార్టీ తీర్చిదిద్దుకుంటుంది.
- మనం ఏ హోదాలో ఉన్న ప్రజల కోసం పని చేయాల్సిందే
- తెలంగాణ ఆత్మను అర్థం చేసుకునే సత్తా.. బీఆర్ఎస్‌కు మాత్రమే ఉంది: కేసీఆర్

**హైదరాబాద్ ,నేటిధాత్రి:**
బీఆర్ఎస్ పార్టీని వీడి దొంగలతో కలిసేటోళ్ల గురించి బాధలేదు.. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మనకు గిదో లెక్కనా..? అని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో పార్టీ కార్యకర్తల సమావేశం శుక్రవారం కూడా కొనసాగింది. కోరుట్ల, జగిత్యాల నియోజకవర్గాల నుంచి వందలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. పార్టీయే నాయకులను తయారు చేస్తది తప్ప.. నాయకులు పార్టీని ప్రభావితం చేయలేరు. నాడైనా నేడైనా నాయకులను తయారు చేసుకున్నది పార్టీనే.. మెరికల్లాంటి యువ నాయకులను పార్టీ సృష్టిస్తది. రెట్టించిన ఉత్సాహంతో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేద్దాం. బీఆర్ఎస్ శ్రేణులకు ప్రస్తుత పరిస్థితులు ఒక లెక్క కాదు. ఒకరు పోతే 10 మంది నాయకులను పార్టీ తీర్చిదిద్దుకుంటుంది. తెలంగాణ ఆత్మను అర్థం చేసుకునే సత్తా.. బీఆర్ఎస్‌కు మాత్రమే ఉంది. కొన్ని సార్లు అబద్ధపు ప్రచారాలను నమ్మి ప్రజలు మోసపోతారు. మొన్నటి ఎన్నికల్లో అదే జరిగింది. మనం ఏ హోదాలో ఉన్న ప్రజల కోసం పని చేయాల్సిందే అని కేసీఆర్ స్పష్టం చేశారు.

కోరుట్ల, జగిత్యాల నియోజకవర్గాల నాయకులు, ప్రజలతో సమావేశం కంటే ముందు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నేతలతో కేసీఆర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పార్టీ బలోపేతంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్, ప్రశాంత్ రెడ్డి, కోరుట్ల, హుజురాబాద్ ఎమ్మెల్యేలు డా. సంజయ్, కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, జీవన్ రెడ్డి, జాజాల సురేందర్, గంప గోవర్ధన్, హన్మంత్ షిండే, ఎల్ రమణ, జగిత్యాల జడ్పీ చైర్మన్ వసంత సురేష్, పెద్దపెల్లి బీఆర్ఎస్ నేత ఉష తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలతో కేసీఆర్ ఆత్మీయ సమావేశాలకు బ్రేక్..

## అధినేతకు 3 రోజులు విశ్రాంతి ఇవ్వాలని బీఆర్ఎస్ నిర్ణయం

**హైదరాబాద్,నేటిధాత్రి:**
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో కార్యకర్తలు, అభిమానులు, ప్రజలతో గత 15 రోజులుగా కొనసాగుతున్న ఆత్మీయ సమ్మేళనాలకు మూడు రోజుల పాటు విరామం ఇవ్వాలని పార్టీ నిర్ణయించింది. ఈ మేరకు కేసీఆర్‌తో పార్టీ ముఖ్యనేతలు చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆత్మీయ సమావేశాల పునఃప్రారంభ వివరాలను, ఏ నియోజకవర్గాల వారు ఎప్పుడు రావాలనే విషయాలను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు.



# అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లో చేరా

- సీఎం సమక్షంలో కాంగ్రెస్ కండువా
- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
తనకు రాజకీయాలకన్నా నియోజకవర్గ అభివృద్ధి ముఖ్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. అధికార పార్టీలో ఉంటే నిధులు తెచ్చుకుని అభివృద్ధి చేసుకోవచ్చన్న ఆలోచనతోనే అధికార కాంగ్రెస్ పార్టీలో చేరానని అన్నారు. అధికారంలో ఉంటే వెసులబాటు తెలియంది కాదన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. దిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకొన్నారు. ఇటీవల జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, తెలంగాణ మాజీ స్పీకర్, భారాస బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి హస్తం గూటికి చేరిన విషయం తెలిసిందే. దీంతో యాదయ్యతో కలిపి ఇప్పటివరకు ఆరుగురు భారాస ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు.

అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయాక, పార్లమెంట్ ఎన్నికల్లో పరువు నిలబెట్టుకుందామనుకున్న బీఆర్ఎస్‌కు అడుగడుగునా ఎదురు దెబ్బలే తగులుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల తర్వాత గెలిచిన ఎమ్మెల్యేలను నిలబెట్టుకోలేకపోవడం.. లోక్‌సభ ఎన్నికల ముందు సిట్టింగ్ ఎంపీలే జంప్ అవ్వడం, టికెట్ దక్కించుకున్న తర్వాత ఊహించని రీతిలో ఝలక్ ఇచ్చేసి కాంగ్రెస్‌లో చేరి పోటీ చేయడం గమనార్హం. ఈ షాక్‌ల నుంచి తేరుకోకముందే వరుసగా నలుగురు ఎమ్మెల్యేలు ఈ మధ్య కాలంలోనే బీఆర్ఎస్‌కు గుడ్ బై చెప్పేయడంతో కారు పార్టీ కంగుతిన్నది. ఇలా ఒక్కొక్కరుగా 'కారు' దిగుతుండగా.. తాజాగా చేవెళ్ల నుంచి వరుసగా మూడుసార్లు గెలిచి హ్యాట్రిక్ సాధించిన కాలె యాదయ్య కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఢిల్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి, టి. కాంగ్రెస్ ఇంచార్జ్ దీపా దాస్ మున్షీల సమక్షంలో ఈ చేరిక జరిగింది. కాంగ్రెస్ కండువా కప్పిన రేవంత్.. యాదయ్యను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మరోవైపు.. త్వరలో మరికొన్ని చేరికలు ఉంటాయని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. కాలె యాదయ్య.. కాంగ్రెస్ పార్టీతోనే తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. ఎంపీపీ, జడ్పీటీసీగా పనిచేసిన ఆయన.. తొలిసారి 2009 ఎన్నికల్లో

ఎస్సీ రిజర్వ్ స్థానమైన చేవెళ్ల నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. టీడీపీ తరపున పోటీచేసిన కోరాని సాయన్న రత్నం గెలిచి.. ఆ తర్వాత టీఆర్ఎస్‌లో చేరారు. 2014 ఎన్నికల్లో పార్టీ మారిన ఇదే ప్రత్యర్థిపైనే.. యాదయ్య పోటీచేసి 781 ఓట్ల మెజార్టీతో తొలిసారి గెలుపొందారు. టీఆర్ఎస్ అధికారంలోకి రావడంతో కొద్దిరోజుల్లోనే గులాబీ కండువా కప్పేసుకున్నారు. ఇక 2018 ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ తరఫున పోటీచేసి 33,552 మెజార్టీతో గెలిచారు. 2023 ఎన్నికల్లో మాత్రం ప్రత్యర్థి పామేని భీమ్ భరత్ కాంగ్రెస్ నుంచి పోటీచేయగా.. సాయన్న బీజేపీ నుంచి పోటీచేశారు. అయినా సరే ఈ ఇద్దర్నీ ఓడించి అతి తక్కువ 268 ఓట్ల మెజార్టీతో గట్టెక్కారు. దీంతో వరుసగా గెలిచి హ్యాట్రిక్ ఎమ్మెల్యే అయ్యారు యాదయ్య. ఈయన రాకతో కాంగ్రెస్ శ్రేణులు, నేతలు హ్యాపీగా ఫీలవుతున్నారు. ఈ చేరికపై ఈయన ప్రత్యర్థి భీమ్ భరత్ మాత్రం ఇంతవరకూ ఎక్కడా స్పందించలేదు.

నేటి ధాత్రి
నిత్యాన్వేషణ వార్తల నిజమార్గం
TELUGU DAILY
వసంతాల అక్షరోద్యమం
20 YEARS ANNIVERSARY

Scan QR to hear and read this news in our Netidhatri

Saturday 29-6-2024 Pages :12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 68 Rs 6.00




# Reaches Like Hillocks...

# Lorries Are In Thousands



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888







## Sand Became Rich Source For Income

- Lorries are filled with above load capacity
- Leaving their lives and causing deaths of others
- Nobody checking the running condition of a lorry
- Nobody observe how much loading is taking place
- Drivers are indulging drunk and drive
- Cleaners are driving the lorries on highways
- Bhupalapalli people are in fear with these lorries
- On one occasion lorry dashed the people who are in bus stand
- On other occasion sand lorry created horrible situation damaging the tens of vehicles
- Officials are taking bribes and remain in silence
- Recently one biker died with sand lorry dashed his vehicle
- So many incidents are not coming out
- Bribes are the main cause for all these incidents
- There is no use of checking
- Huge loss is facing by the Government
- Hundreds of crores loss to the exchequer with the attitude of officials
- Government need to arrange special vigilance

HYDERABAD,NETIDHATHRI :

When anybody happen to visit Kaleswarm belongs to Bhupalapalli district you can see hillocks size sand heaps, those fell you in deep astonishment because they looks like real hillocks. Such a huge heaps of sand is accumulated by some people and silently running their sand business without any obstructions. Everybody knows this 'sand danda' but nobody dare enough to raise their voice. Actually Government wanted to develop Kaleswaram. For this purpose it gave permissions to collect sand from the banks of Godavari at Kaleswaram. This business started in slow pace and gradually it reached to the state hundreds of Lorries used to come here for sand collection. Now this number reached to thousands. As per the government regulations sand business people shall fill their Lorries up to some level fixed by the government. Unfortunately these people filling their Lorries more than the permission given and running them with overload. Like this those business people are used to mischief the government not paying the required tax amount. Like that every day thousands of tonnes of sand have been transferring from Kaleswaram. If any story regarding this sand 'danda' appear in media, officials create some flutter for one or two days and later the situation remain same. Entire this sand has been transported to Hyderabad. Sand Lorries are not allowed during day time. All such Lorries travel during night time only. Taking this as advantage the business people are transporting the sand filling each Lorry more than permitted quantity. In other wards all such Lorries are carrying sand in overload and moving towards Hyderabad. This has become regular practice without any preventing measures. Those officials responsible remain silent accepting bribes from these business people. Nobody take care of maintenance of such Lorries because they feel thousands of rupees loss when one Lorry stops per one day. This is the main reason for accidents caused by such Lorries.

Such Lorries won't have enough fitness because of lack of maintenance and at the same time drivers indulge in rash driving in order to reach Hyderabad before early morning. This rash driving is main reason for accidents. They simply dash the people and goes away. Police also on some occasions create drama in the name of checking and won't observe the person who is driving the Lorry. They won't bother whether that driver has authentic licence or not. Some Lorries have been driven by some unauthorised persons who won't have proper licences. Every Lorry has one cleaner. Generally such cleaners are in the age of below 20 years. When the Lorry enters the high way, the main drivers entrusted the driving responsibility to such cleaners and drivers went on sleep. During night time, no proper checking takes place in between Warangal and Hyderabad. If the cleaners smell the checking immediately wake up the main drivers who are in sleep and hand over the vehicle to them. The driving of Lorries by such inexperienced cleaners is causing accidents. Recently one sand Lorry dashed one two wheeler from backside and went away near Ghatakesar. The person who is travelling on two-wheeler died on the spot. During recent elections, some persons belong to one political party belong to other places came to Bhupalapalli for campaign purpose. They stayed there for some days and returned back to their native places two days before polling. Two among them came to Bhupalapalli bus stand and waiting for their bus to Mahabubnagar. At that time one sand Lorry came with great speed and dashed them where they died on the spot. Now Bhupalapalli people are in fear of these Lorries and for their rash driving. If they want to move outside, they remain in fear of their lives, due to these Lorries. Recently one sand Lorry dashed five two-wheelers those parked on road side in Bhupalapalli. All those vehicles smashed due to this accident. Two persons who were standby subjected to minor injuries.

During night time the sounds created by these Lorries irritating the people for not allowing them for proper sleep. Hundreds of Lorries starts at a time in queue line and drivers blow horns in reckless manner. The people who are suffering from diseases especially heart patients are facing lot of problem with the sounds produced from blowing the horns. Police know well about all these things but they are unable to control them. Those Lorries travelling with overload may face break failures because, they are being continue in service every day without proper maintenance. Even drivers also unable to control such vehicles those are not in proper condition. During night times drivers used to drink liquor and take 'Gutkas'. In recent times police organises some awareness programmes for auto and cab drivers. Unfortunately they did not call the drivers of heavy vehicles. In recent times the use of 'Ganja' raised to more than usual. Really speaking auto drivers won't have money to take 'Ganja'. Cab drivers never go for it because they are being subjected to frequent checkups. The heavy vehicle drivers used to travel during night time. Heavy loads added with drivers who took liquor or drugs causing for accidents. Generally heavy vehicle driving is laborious activity. In order to overcome this tiresomeness drivers used take alcohol and other drugs. When they are travelling on high ways due to consuming alcohol they may went on sleep which is not in their control. All these are reasons for accidents. For all these happenings we have to show our fingers towards officials who remain silent after taking bribes. Even now it is necessary for the government to establish strict vigilance on the high ways to prevent such rash driving causing accidents. Licences of those Lorries carrying sand load more than permit given shall be cancelled. At the same time royalty shall collect from those business people who are doing this sand business in illegal manner.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
29-06-2024 శనివారం

# ఎంపీ వద్దిరాజు మాజీ ప్రధాని పీవీకి ఘన నివాళులు



**ఢిల్లీ, నేటిధాత్రి :**
స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి పీ.వీ.నర్సింహారావు 104వ జయంతి సందర్భంగా భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర,విప్ దీవకొండ దామోదర్ రావులు ఢిల్లీలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలు జల్లి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీవీ దేశానికి చేసిన సేవల్ని గుర్తు చేసుకున్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**శాయంపేట, నేటిధాత్రి:**
శాయంపేట మండలం కేంద్రంలో కూడలి వద్ద 103వ జయంతి వేడుకను దేశ మాజీ ప్రధాని విప్లవాత్మక ఆర్థిక సంస్కరణల మార్గదర్శి పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని, పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విప్లవాత్మక సంస్కరణలు, సాహసోపేత నిర్ణయాలతో భారతదేశం బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు పునాదులు వేశారని గుర్తుచేశారు. ఏ పదవి చేపట్టినా దానికి వన్నె తీసుకొచ్చారని అన్నారు. ఆయన విద్యాశాఖ మంత్రిగా ఉన్న సమయంలో గురుకుల విద్యను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో నవోదయ పాఠశాలలను ప్రారంభించి, జైళ్ల శాఖ మంత్రిగా ఉన్న సమ యంలో ఓపెన్ జైల్ అనే పద్ధతికి శ్రీకారం చుట్టారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు చేసి స్వాతంత్రం కోసం గొప్ప మహానీయుడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నేతలు, అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# మంత్రివర్గంలో దొంతికి దక్కేన అవకాశం



**నెక్కొండ, నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్రంలో నుతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో తొలి విడతలోనే మంత్రి పదవి వస్తుందని ఆశించిన నర్సంపేట శాసనసభ్యులు, దొంతి మాధవరెడ్డి కి ఢిల్లీ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా పార్టీ వర్గాలు తెలిపాయి .అయితే మంత్రివర్గ కూర్పులో సామాజిక వర్గాల సమికరణలు, పార్టీ రాష్ట్రస్థాయి నేతలు దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవి ఇవ్వలేకపోయారు. అయితే రెండవ విడత మంత్రివర్గ విస్తరణ ఉంటుందని రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో, ఈసారి తప్పకుండా దొంతి మాధవ రెడ్డికి మంత్రి పదవి వస్తుందని ఆయన అభిమానులు కొండంత ఆశతో ఎదురుచూస్తున్నారు. దొంతి మాధవ రెడ్డి అభిమానులు ఏది ఏమైనా దొంతికి మంత్రి పదవి ఖాయమని కొందరు మరీ వాదిస్తున్నారు. దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవి వస్తే నర్సంపేట నియోజకవర్గం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఇక్కడ ఎవరు మంత్రి పదవిని ఆశించలేదు. నర్సంపేట చరిత్రలో తొలిసారిగా మంత్రి పదవి దక్కించుకున్న ఘనత దొంతి మాధవరెడ్డి కి దక్క నున్నది. అయితే మాస్ ఫాలోయింగ్ అధికంగా ఉననేతగా దొంతి మాధవరెడ్డికి ఒక పేరు ఉంది .మంత్రి పదవి వస్తే రాష్ట్రస్థాయిగా అభిమానులను చూడగోనే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నట్టుగా పార్టీ వర్గాలు అభిమానులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా మంత్రి పదవికి అర్హతగల వ్యక్తిగా దొంతిమాదిరెడ్డి ప్రజల నోళ్ళల్లో నానుతున్నాడు.

# ఆర్థిక సంస్కరణల జాతి పిత పీ.వీ నరసింహారావు



**కమలాపూర్, (హన్మకొండ), నేటిధాత్రి :**
మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 103 వ జయంతి పురస్కరించుకొని తెలంగాణ బ్రా హ్మణ సేవా సంఘం ఆధ్వర్యములో హన్మకొం డ బస్టాండ్ సర్కిల్ వద్ద ఉన్న పీవీ విగ్రహా నికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్య నిర్వాహ క అధ్యక్షుడు మోత్కూరి రాము మాట్లాడు తూ.. ఆర్థిక సంస్కరణల జాతిపిత పీవీ నరసి ంహారావు అని కొనియాడారు.. ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఉదయమర్రి కృష్ణ మూర్తి మాట్లాడుతు దేశ ప్రధానిగా బాధ్య తలు చేపట్టిన తొలి తెలుగు వ్యక్తి పీవీ అని, సంస్కరణలు తీసుకొచ్చి దేశాన్ని ఆర్థిక ఇబ్బ ందుల నుండి గట్టెక్కిచ్చిన గొప్ప నాయకు డని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సేవాసంఘం రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు మోత్కూరి రాము,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీమతి దేవులపల్లి వాణి,జిల్లా అధ్యక్షులు ఉదయమర్రి కృష్ణమూర్తి,డింగరి శ్రీకాంత్,జాగ ర్లపుడి శ్రీనివాస్ యువజన నాయకులు విష్ణుదాస్ వంశీధర్,సాయిరాం,కామేశ్వర రావ్, సురేష్ మరియు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

## ప్రజా సంక్షేమ వేదిక రాష్ట్ర నాయకులు శనిగరపు శ్రీనివాస్



**పరకాల, నేటిధాత్రి :**
ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి అని ప్రజా సంక్షేమ వేదిక రాష్ట్ర నాయకులు శనిగరపు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం పరకాల లోనిప్రభుత్వ గురుకుల పాఠశాలలో కమిటీ ఆద్వర్యం లో సర్వే నిర్వహించారు.రాష్ట్రం లోని అనేక ప్రభుత్వ గురుకుల పాఠశాల లకు స్వంత భవనాలు లేక అద్దె భవనాలలో అంటూ సమస్యల వలయం లో కొట్టుమిట్టాడుతున్నాయి అని, విద్యార్థులకు సరైన మరుగుదొడ్లు,మంచి నీటి సౌకర్యం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.చాలా గురుకుల పాఠశాలల్లో సరిపడ ఉపాధ్యాయులు లేరన్నారు.ప్రభుత్వం చిత్తుద్ధితో వెంటనే నిధులు మంజూరు చేసి గురుకుల పాఠశాలలకి స్వంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఎంజేపీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు చేపట్టిన డా, రవీందర్



**కమలాపూర్ (హన్మకొండ), నేటిధాత్రి:**
మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి బాపూలే రెసిడెన్షియల్ బాలుర స్కూల్ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ టి. రవీందర్ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆయన కమలాపూర్ లో ప్రిన్సిపాల్ గా పనిచేసి బదిలీపై సైదాపూర్ వెళ్లడం జరిగింది. ప్రస్తుతం గ్రేడ్ 1 ఆఫీసర్ గా ప్రమోషన్ పై కమలాపూర్ వచ్చారు. ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టిన రవీందర్ ని స్థానిక కమలాపూర్ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క ఇచ్చి శాలువాతో సత్కరించి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటం బహుకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ కమలాపూర్ కు ప్రమోషన్ పై రావడం సంతోషంగా ఉందని కమలాపూర్ ఎం జె పి స్కూల్‌లో నాణ్యమైన విద్య అందించడానికి తన వంతుగా కృషి చేస్తానని, పిల్లల బంగారు భవిష్యత్తుకై అన్ని వసతులు ఉండేలా చర్యలు తీసుకుని మంచి వాతావరణం నెలకొల్పుతానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పుల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘ నూతన భవన నిర్మాణ శంకుస్థాపన మహోత్సవం



**శాయంపేట, నేటిధాత్రి :**
శాయంపేటమండలంలోని పత్తిపాక గ్రామంలో పద్మశాలి భవన నిర్మాణానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పద్మశాలి కులస్తులు ఒకచోట కూర్చొని వారి సమస్యలను పరిష్కరిం చుకోవడానికి ఈ భవనం తోడ్పడుతుందని అన్నారు. 10 లక్షల సి డి ఎఫ్ నిధులతో పాటు అదనంగా మరో 10 లక్షలు కేటాయించినట్లు స్పష్టం చేశారు. అదేవిధంగా పత్తిపాక నుండి ప్రగతి సింగారం వెళ్లే రైతుల సౌకర్యం కోసం 30 లక్షల నిధులతో కల్వర్టు నిర్మాణం చేపడతామని అలాగే సిసి రోడ్ల నిర్మాణం చేపడతా మని అన్నారు. అంతేకాకుండా అంబులెన్స్ ను త్వరలోనే మండల ప్రజలకు అందు బాటులోకి తెస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దూదిపాల బుచ్చిరెడ్డి, చల్ల చక్రపాణి, చిట్టి రెడ్డి రాజిరెడ్డి, జంగారెడ్డి, రేణిగుంట్ల సదయ్య, చేనేత సహకార సంఘం అధ్యక్షులు గుర్రం రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ కందగట్ల ప్రకాష్, పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

- విధులకు దుమ్మా కొడితే కఠిన చర్యలు.
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.



**చిట్యాల, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలో శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సుడిగాలి పర్యటన చేశారు, అనంతరం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించి ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను రోగులను అడిగి తెలుసుకోవడం జరిగింది, అలాగే ఆసుపత్రి యొక్క రికార్డులను అడిగి పరిశీలించడం జరిగింది, ఉద్యోగుల ప్రతిరోజు విధులకు హాజరుకావాలని హాజరుకాని వారిపై కఠిన చర్యలు ఉంటాయని, వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, హాస్పిటల్లో సౌకర్యాలు ఏ విధంగా ఉన్నాయని అలాగే ల్యాబ్ సౌకర్యం ఎలా ఉందని రక్త పరీక్షలు మూత్ర పరీక్షలు సంబంధించిన ల్యాబ్ ను సందర్శించి రోగులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూపర్డెంట్ తిరుపతిని ఆదేశించారు, సిబ్బందిపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని అన్నారు విధులకు దుమ్మా కొట్టే ఉద్యోగులపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ జీడి తిరుపతి, తాహశీల్దార్ మమ్మద్ ఖాజా మైనుద్దీన్. ఆర్ ఐ రాజు, జిల్లా మండల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా పీవి నర్సింహారావు జయంతి

## నివాళులు అర్పించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**పరకాల, నేటిధాత్రి :**
పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో పట్టణ అధ్యక్షులు కొయ్యడా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పి.వి నరసింహారావు చిత్రపటానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాలి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ ఆర్థిక పరిస్థితులు చక్కదిద్దిన మహానుభావుడు,ఎన్నోసార్లు కొత్త కొత్త పద్ధతులను అవలంబిస్తూ దేశ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచిన మహానుభావుడు,అన్ని భాషలు మాట్లాడగల కోవిదుడు మన దేశ ఆర్థిక పరిస్థితి ఇప్పుడు ఇలా ఉంది అంటే ఆ మహానుభావుడు ప్రవేశపెట్టిన ఆర్థిక విధానాలే కారణం,17 భాషల్లో ప్రావీణ్యం ఉన్నా మాతృభాష తెలుగు అభివృద్ధికి ఎంతగానో కృషిచేశారు,అలాంటి మహానుభావుడు తెలుగుజాతి ముద్దుబిడ్డ కావడం మనకేంతో గర్వకారణం అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి,పట్టణ ఉపాధ్యక్షులు ఒంటేరు శ్రవణ్,ఎంపీటీసీ మల్లారెడ్డి,మాజీ ఎంపీటీసీ రవి,బ్లాక్ కాంగ్రెస్ వీర్ల చిన్ని,సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం శివకుమార్, సీనియర్ నాయకులు కొలుగురి రాజేశ్వరరావు, చిన్నాల గౌనాథ్,దాసరి భిక్షపతి నేత,చిట్టిరెడ్డి వెంకట్ రెడ్డి,ఆముదాలపెల్లి క్రాంతి,దుబాసి వెంకటస్వామి,లక్కం శంకర్,మెరుగు శ్రీనివాస్,గుడెల్లి సధన్,రజినీకాంత్, చిర్ర రాజన్న,రాజేష్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలి

## మంత్రి దనసరి అనసూయ సీతక్క.



**ములుగు (టౌన్), నేటిధాత్రి :**
ములుగు జిల్లా లోని వసతి గృహాల పరిసరాలు పరి శుభ్రంగా ఉంచు కోవాలి విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని, వసతి గృహాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు శుక్రవారం రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా లతో కలిసి ఏటూరు నాగారం ఆకులవారి ఘనపురం లోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ వసతి గృహం పరిశీలించి, విద్యార్థులతో అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్దులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని, ఆహారం సరిగా ఉంటే విద్యార్దులు చదువు పై దృష్టి పెడతారని, వసతి గృహాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. విద్యార్దులు చదువు తో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, స్కిల్ డెవలప్మెంట్ తగతులపై ఆసక్తి కనబర్చాలని విద్యార్దులకు సూచించారు. జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, జీవిత లక్ష్యాలను ఎంచుకోవాలని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. పౌష్టిక ఆహారం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ , ఏటూరు నాగారం ఏఎస్పీ మహేష్ బాబా గీతే, ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వసంతరావు, ఏ టి డబ్ల్యూ ఓ దేశిరం , ఇతర అధికారులు పాలోన్నారు.

# బ్యాంకర్లు నిర్దేశించిన రుణాలు మంజూరు చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి నేటిధాత్రి**
శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో 2024-25 జిల్లా వార్షిక రుణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ ప్రకటించారు. ఈ సందర్భంగా వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకర్లు ప్రాధాన్యతారంగాలకు కేటాయించిన లక్ష్యాలను సాధించాలని తెలిపారు. 2023-24 ఆర్థిక సవత్సరంలో జరిగిన ప్రగతిపై బ్యాంకర్లతో డిసిసి, డిఎల్ఆర్సి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన 2024-05 సంవత్సరంలో 2223.41 కోట్లు రుణ మంజూరుకు కమిటీ ఆమోదించిందని తెలిపారు. ఈ సందర్భంగా 12 రంగాలకు 1991.55 కోట్లు రుణాలు మంజూరు.లక్ష్యం కాగా 1453.32 కోట్లు రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. పీఎం ఈజిపి లక్ష్యం 75 యూనిట్లుకు 243.74 కోట్లు లక్ష్యం కాగా 26 యూనిట్లు మంజూరు 96.31 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. 35354 మందికి 209.94 కోట్లు ముద్ర రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. 2024-25 జిల్లా వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను సాధించే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కేటాయించున్న లక్ష్యం మేరకు వ్యవసాయ, చేపలు పెంపకానికి, పామాయిల్ సాగు, స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు, మహిళ స్వయం సహాయక సంఘాలు ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తున్నదని, అట్టి ప్రాధాన్యత ను గుర్తించి మహిళా సంఘాలకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఎస్. హెచ్.జి మహిళా సంఘాలకు రుణాలు మంజూరుకు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. వీధి వ్యాపారులకు మొదటి విడతగా మంజూరు చేసిన 10, 20 వేలు చెల్లించిన 186 మందికి వక్కొక్కరికి 50 వేలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. మన జిల్లాను నీతి ఆయోగ్ యాస్పిరేషనల్ జిల్లాగా ప్రకటించిందని, అట్టి యాస్పి రేషన్ జిల్లాలో 50 కామన్ సర్వీస్ సెంటర్స్ ఏర్పాటు లక్ష్యం కాగా 40 ఏర్పాటు చేశారని, మిగిలిన 10 ఏర్పాటు చేయాలని సూచించారు. కామన్ సర్వీస్ సెంటర్స్ ఏర్పాటుకు 1.20 కోట్లు సబ్సిడీ మంజూరు చేసినట్లు తెలిపారు. రేగొండ లో బాంక్ బ్రాంచ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందచేయాలని ఎల్డిఎం కు సూచించారు. జిల్లాలో చేపలు, డ్రాగేన్ పండ్ల తోటలు, గొర్రెలు పెంపకానికి. మంచి అవకాశాలు న్నాయని బ్యాంకర్లు ఇట్టి యూనిట్స్ ఏర్పాటుకు రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎల్డిఎం తిరుపతి, ఆర్బిఐ నోడల్ అధికారి ఆలీబాబా, నాబార్డు ఈజిఎం రవి, డిఆర్డిఓ నరేష్, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు, మత్స్యశాఖ అధికారి అవినాష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# దివంగత ప్రధాని పీవీని స్ఫూర్తిగా తీసుకోవాలి

- ఆర్థిక సంస్కరణలతో దేశ భవిష్యత్తును తీర్చిదిద్దిన జ్ఞాని
- బహుభాషా కోవిదుడు పీవీ నరసింహారావు
- కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి



**కూకట్పల్లి, నేటిధాత్రి :**
దివంగత భారత ప్రధాని పీవీ నరసిం హారావు అమోఘమైన తెలివి తేటలకు నిదర్శనమని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు. దివంగత భారత ప్రధాని పీవీ నరసిం హారావు జయంతిని పురస్కరించుకుని శుక్రవారం కె పి హెచ్ బి కాలనీలో శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పీవీ నరసింహారావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ భారతదేశ ఆర్థిక వ్య వస్థను ఉద్ధరించి, దేశం ఈ నాడు ఇంత గొప్ప ఆర్థికశక్తిగా వెలుగొందడానికి పునాదులు వేసిన అపర చాణుక్యుడు అని కొనియా డారు. ఇహలో క బంధాలన్నీ వదిలేసి, కుర్తాలం పీఠాధిప తిగా వెళ్దామని సిద్ధ పడుతున్న తరుణం లో దేశమాత పిలు పు వచ్చిందన్నారు.ఎంత మందో అధి కార పీఠం కోసం అర్రులు చాస్తున్న వేళ,తనొచ్చి ప్రధాన పదవి పీఠాన్ని అధిష్ఠించారని అన్నారు.ఒక మైనారిటీ ప్రభుత్వాన్ని ఐదేళ్ళ పాటు విజయవంతంగా నడ పడంలో అనేక సవాళ్ళు, ఆటుపోట్లు, అపనిందలు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. పదవిలో ఉండగానే,కోర్టు ఖర్చు కోసం, ఇల్లు కూడా అమ్ముకున్న స్థిత ప్రజ్ఞుడని కొనియాడారు.హంగూ, ఆర్భాటం, ఆడంబరం,అతిశయం, ప్చార యావ లేని నిరాడంబర, రాజనీతిజ్ఞుడని పేర్కొ న్నారు.పీవీ నరసింహారావు లాంటి గొప్ప నాయకుడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, మహిళా అధ్యక్షురాలు రజితమ్మ, జోజమ్మ, బి సంజీవరావు, మేకల మైకల్, బి బ్లాక్ అధ్యక్షరాలు రేష్మ, మాజీ వార్డు సభ్యురాలు మనీ అమ్మ,వ ర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి ఫణీంద్ర కుమార్ ,బాబ్జి కుమార్, నాగమల్లే శ్వరరావు లుంగీ రాజు,రాజు ముదిరాజు, శేషగిరిరావు,సూరిబాబు, కొమ్ము బాబు,తదితరులు పాల్గొన్నారు.

# గౌతంపూర్‌లో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన

## పంచాయతీ సెక్రటరీ జ్యోతి ఆధ్వర్యంలో కార్యక్రమం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటిధాత్రి :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ఐఏఎస్ ఆదేశానుసారం గౌతమ్ పూర్ గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంపీ ఓ సత్యనారాయణ సూచనలతో గౌతమ్ పూర్ పంచాయతీ సెక్రటరీ జ్యోతి ఆధ్వర్యంలో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన కార్యక్రమం గ్రామ సభ ద్వారా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సెక్రటరీ మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా అనే వ్యాధి మన శరీరంలోని హిమోగ్లోబిన్ పై ప్రభావితాన్ని చూపిస్తుందని దాని ద్వారా హిమోగ్లోబిన్ తగ్గిపోయి రక్తహీనత వచ్చి మనిషి నీరసంగా,వ్యాధి నిరోధకత లేకుండా ,అనేక జబ్బుల బారిన పడతాడని అనగా గుండె నొప్పి, పక్షవాతం, పుపూస రక్త పోటు, అందత్వం, పిత్తాశయ రాళ్లు, గర్భధారణ సమస్యలు, అవయవ నష్టం తదితర వ్యాధులు రావచ్చని తెలియజేశారు. అందరూ సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు చేయించుకోవాలని దాని కొరకై వైద్య ఆరోగ్యశాఖ సిద్ధంగా ఉందని ప్రజలందరికీ అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రగతి గ్రామ సమాఖ్య వివో ఏ పద్మ డ్వాక్రా మహిళలు ఏఎన్ఎం విజయ కుమారి కౌసల్య కాంతామని ఆశాలు నిర్మల సరోజ సరిత వెంకటలక్ష్మి ఫీల్డ్ అసిస్టెంట్ కేస్లీ పంచాయతీ గుమస్తా శివ గ్రామ పెద్దలు రవీందర్ వివో ఏ జాల విజయ ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# తమకు నష్టపరిహారం ఇవ్వలేదని రైతులు ఆందోళన



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండలం నరసింహుల పల్లె గ్రామంలో రైల్వే లైన్ వస్తున్నందున గ్రామంలో రైతులకు ఇప్పటికి నష్టపరిహారం ఇవ్వలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గ్రామంలో 168.. 169.. సర్వే నెంబర్లలో10. పరికరాల భూమిని రైల్వే లైన్ కోసం రెవెన్యూ అధికారులు సేకరించి చెక్కులు పంపిణీ చేశారని కానీ 168 సర్వేనెంబర్లో గల ఉన్న మూడు బావులు ఒక బోర్వెల్ కు చెక్కులు రెవెన్యూ అధికారులు ఇవ్వడం లేదని వాటికోసం ఎమ్మార్వో ఆర్డీవో ఆఫీసుల చుట్టూ ఆరు నెలలుగా తిరుగుతున్నామని ఎమ్మార్వో ని కలిస్తే ఆర్డీఓ కి ఆర్డీఓడి కలిస్తే ఎమ్మార్వో కి అని తిప్పుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గురువారం రోజున రైల్వే అధికారులు భూములలో పనులు మొదలు పెట్టారని ప్రభుత్వం కేటాయించిన డబ్బులు ఇవ్వకుండా పనులు ఎలా మొదలు పెడతారని రైతులు ప్రశ్నిస్తే రైల్వే అధికారులు మీపై పోలీస్ కేసులు పెడతామని బెదిరిస్తున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు నష్టపరిహారం ఇచ్చిన తర్వాతే పనులు మొదలు పెట్టాలని సంబంధిత ప్రభుత్వ అధికారులను రైతులు వేడుకుంటున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు నష్టపరిహారం ఇవ్వాలని వారు కోరుచున్నారు.

# యాదవ సంఘం ఆఫీస్ ప్రారంభించిన జిల్లా అధ్యక్షుడు



**జమ్మికుంట, నేటిధాత్రి :**
కోరపల్లి గ్రామ అఖిలభారత యాదవ మహాసభ సంఘం అధ్యక్షులు బక్కతట్ల శ్రీనివాస్ యాదవ్ ఉపాధ్యక్షులు గిరవేన శంకర్ యాదవ్ మరియు కమిటీ సభ్యులు మరియు గ్రామ యాదవ కులస్తుల అందరి సమక్షంలో గౌరవ జిల్లా అధ్యక్షులు నాగారపు సత్యనారాయణ యాదవ్ మండల అధ్యక్షులు జిల్లా కార్యవర్గ సభ్యులు కార్యవర్గం చేతుల మీదుగా కోరపల్లి గ్రామంలో అఖిలభారత యాదవ మహాసభ సంఘం ఆఫీసును ఓపెనింగ్ చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గిరవైన రాజయ్య మరియు యాదవ కుల పెద్దలు యాదవ యూత్ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది వీరందరికీ గ్రామ నాయకులు సంఘీభావం పలకడం జరిగింది శ్రీనివాస్ అధ్యక్షులు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నన్ను అధ్యక్షులుగా ఎన్నుకోబడిన నా యొక్క కులస్తులందరికీ నేను ఎలాంటి అవసరం ఉన్న వాళ్ల వెంటనే ఉంటానని హామీ ఇచ్చినారు.

# రొమ్ము క్యాన్సర్‌పై ప్రతి ఒక్క మహిళ అవగాహన కలిగి ఉండాలి

## మందమర్రి జీఎం మనోహర్




**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్క మహిళ రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలని మందమర్రి ఏరియా జీఎం మనోహర్ అన్నారు. శుక్రవారం రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రి లో ఆసుపత్రి ఏసిఎంఓ డాక్టర్ ఉషా రాణి అధ్యక్షతన బసవతారకం ఇండో అమెరికన్ హాస్పటల్ హైదారాబాద్ వారు బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ ను ఏర్పాటు చేయగా ముఖ్య అతిదులుగా మందమర్రి ఏరియా జీఎం మనోహర్ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జీఎం మనోహర్ మాట్లాడుతూ.... రొమ్ము క్యాన్సర్ అనునది ప్రపంచవ్యాప్తంగా స్త్రీలలో సంబభవించే క్యాన్సర్లలో అత్యంత సాధారణమైన క్యాన్సర్ అని తెలిపారు. సాధారణంగా మహిళలు రొమ్ముకి క్యాన్సర్ ను ఎవరికి తెలియపరచని కారణంగా చివరి దశలో ఆసుపత్రికి వెళితే ఉపయోగముండదని మొదటి దశలోనే ఆసుపత్రులకు వెళ్లి స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవాలని అన్నారు. సింగరేణిలో పనిచేసే మహిళా కార్మికురాళ్ళు, ఉద్యోగుల కుటుంబాల మహిళలకు సింగరేణి సంస్థ, సిఎండి బలరాం నాయక్ ఒక మంచి అవకాశాన్ని కల్పించారని, ఈ అవకాశాన్ని మహిళా ఉద్యోగులు, కార్మికుల కుటుంబ సభ్యులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఏరియా ఆసుపత్రిలో సుమారు 100 మంది మహిళలు స్క్రీనింగ్ టెస్ట్ కు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని పేర్కొన్నారు. రొమ్ము పరిసర ప్రాంతాలలో చిన్న చిన్న గడ్డలుగా ప్రథమ దశలో ఉన్నపుడే జాగ్రత్త పడి వెంటనే వైద్యులను సంప్రదిస్తే రొమ్ము క్యాన్సర్ ను నివారించవచ్చు అని, సిగ్గు,బిడియాలతో ఎవరికి చెప్పకుండా ఉంటే వ్యాధి ముదిరి ప్రాణాంతకం అవుతుందని వైద్యులు చెపుతున్నారని తెలిపారు. దగ్గర్లోని సింగరేణి ఆసుపత్రి,డిస్పెన్సరిలలో వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. బసవతారకం ఆసుపత్రి వైద్యులు నిర్వహించే వైద్య శిబిరాన్ని 45 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి ఒక్క సింగరేణి మహిళా ఉద్యోగి,కుటుంబసభ్యులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ శ్యాం సుందర్,ఆసుపత్రి వైద్యులు ప్రసన్న కుమార్,రాజ్ కుమార్, ఏఐటియుసీ సెంట్రల్ సెక్రటరీ అక్బర్ ఆలీ,ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రమేష్,బసవతారకం ఆసుపత్రి వైద్యులు,కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రం సందర్శించిన జిల్లా కలెక్టర్



**చిట్యాల, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ ను శుక్రవారం రోజున భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగ సందర్శించారు, అదే సమయంలో చిన్నారి కట్కూరి చిట్టి పుష్పగుచ్చంతొ కలెక్టర్ రాహుల్ శర్మ కి ఇచ్చి ఆహ్వానం పలికి శుభాకాంక్షలు తెలిపింది, ఈ సన్నివేశం అక్కడ ఉన్న వారిని ఆశ్చర్యం కలిగించింది, వెంటనే కలెక్టర్ ఆ చిట్టి ని అభినందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీలో మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందించాలని అంగన్వాడి టీచర్లను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సంధ్యారాణి, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల నిధుల కోసం అప్లై చేసుకోండి

## ➢వారం రోజుల్లో ముగియనున్న గడువు ➢ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, నేటిధాత్రి :**
ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల బోనాలకు సంబంధించిన నిధుల కేటాయింపు కోసం నిర్వహణ కమిటీలు హబ్సి గూడ లోని ఆంజనేయ స్వామి దేవాలయంలో అప్లికేషన్ పత్రాలు ఈ ఓ కి అందజేయాలి అని వారం రోజుల్లో గడువు ముగియనుంది అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గత సంవత్సరం దరఖాస్తు చేసుకున్న వారు కూడా మరల దరఖాస్తు చేసుకోవాలి అని ఆయన తెలిపారు. ఆశాడ బోనాల ఉత్సవాల కు అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు త్వరలోనే రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.

# సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన ర్యాలీ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటిధాత్రి :**
కొత్తగూడెం. జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ఐఏఎస్ ఆదేశానుసారం ఐకెపి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చుంచుపల్లి మండలం రుద్రంపూర్ గ్రామపంచాయతీలో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి పై అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా. డాక్టర్ మహేందర్. మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా అనే వ్యాధి మన శరీరంలోని హిమోగ్లోబిన్ పై ప్రభావితాన్ని చూపిస్తుందని దాని ద్వారా హిమోగ్లోబిన్ తగ్గిపోయి రక్తహీనత వచ్చి మనిషి నీరసంగా,వ్యాధి నిరోధకత లేకుండా,అనేక జబ్బుల బారిన పడతాడని అన గా గుండె నొప్పి, పక్షవాతం, పుపుస రక్త పోటు, అందత్వం,పిత్తాశయ రాళ్లు, గర్భధారణ సమస్యలు, అవయవ నష్టం తదితర వ్యాధులు రావచ్చని తెలియజేశారు. అందరూ సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు చేయించుకోవాలని దాని కొరకై వైద్య ఆరోగ్యశాఖ సిద్ధంగా ఉందని ప్రజలందరికీ అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో. ఏఎన్ఎం జ్యోతి రాణి. ఆశ వర్కర్ ధనలక్ష్మి. మరియు ఎర్రగడ్డ గ్రామ ప్రజలు పాల్గొని.సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిని అరికట్టాలని ముమ్మరంగా ప్రచారం నిర్వహించడం జరిగింది.

# ప్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్ శిబిరాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**చిట్యాల, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని ప్రీ స్కూల్ ట్రైనింగ్ క్లాస్ లో భాగంగా జిల్లా కలెక్టర్ చిట్యాలలో జరుగుతున్న రామచంద్రపురం అంగన్వాడీ కేంద్రంలో ఇస్తున్న శిక్షణ శిబిరానికి ఆకస్మిక తనిఖీ చేసి అంగన్వాడి టీచర్స్ కు ఇచ్చే శిక్షణ ఎలా ఇస్తున్నారు ఇటువంటి మెటీరియల్ ఉపయోగిస్తున్నారు ఆటపాట కథ పిల్లలకుకల్పించే ఐదుఅభివృద్ధిలు తొమ్మిది అంశాల ద్వారా ఇచ్చే ట్రైనింగ్‌ను విజిట్ చేసి చిట్యాల వన్ సంధ్యారాణి టీచరుకేంద్రాన్ని సందర్శించి అక్కడి పిల్లలతో ఆటపాటలా డించి పిల్లల పేర్లతో పరిచయంచేసుకొని ముచ్చటలాడించి పోషణ వాటిక లో పెంచే కూరగాయలు ఆకుకూరలను పరిశీలించి వర్షాకాల మైనందన ఇంకా పండ్ల మొక్కలను మునగ చెట్టు కేంద్రం హాల్లాదంగాఉండటానికి పూల మొక్కలు పెంచాలని సూచించినారు సెంటర్ శుభ్రత పిల్లల హాజరు పిల్లలుమాట్లాడే తీరు చాలా చాలా బాగుందని టీచరునుఅభినందించారు కలెక్టర్ వెంట ఎమ్మార్వో గారు ఎంపీడీవో సిడిపిఓ అంగన్వాడీ టీచర్స్ సంధ్యారాణి భాగ్యలక్ష్మి సుజాత అరుణ జ్యోతి త్రివేణి ఉ మాఉన్నారు.

# పైప్ లైన్ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్



**కూకట్పల్లి, నేటిధాత్రి :**
124 డివిజన్ పరిధిలోని ఇండియన్ బ్యాంక్ నుండి ఎల్లమ్మ చెరువు సర్ ప్లస్ నాలా వద్దకు రెండు కోట్ల రూపాయల నిధులతో జరుగుతున్న భూగర్భ పైప్ లైన్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరి గింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఉషముళ్ళపూడి ప్రధాన రహదారిలోని శుభోదయ కాలనీ పరిసర ప్రాంతాలలో రోడ్డు మీద నిలిచి పోతున్న వరద నీరుని ప్రస్తుతం నిర్మిస్తు న్న పైప్ లైన్ల ద్వారా నేరుగా ఎల్ల మ్మచె రువు సర్ ప్లస్ నాలలో కలిసేట ట్లుగా ఏర్పాటుచేసి పైప్ లైన్ నిర్మాణం జరుగు తుందని అన్నారు. చిన్న వర్షానికి కూడా గతంలో చాలాసార్లు ఇండియన్ బ్యాంక్ వద్ద నీరు నిలిచిపోయి పక్కన ఉన్న ఇండ్లలోకి, అపార్టుమెంట్ సెల్లార్ లలోకి నీరు చేరి ప్రజలు చాలా ఇబ్బంది పడేవారని గుర్తు చేశారు. ఇప్పుడు ఈ భూగర్భ పైప్ లైన్ నిర్మా ణంతో వరద నీటి సమస్య తొలగిపో తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి,శివరాజ్గౌడ్,షౌకత్ అలీ మున్నా,పోశెట్టిగౌడ్,నజీర్,మోజెస్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో డీఈవో దిష్టిబొమ్మ దహనం



**రామయంపేట (మెదక్), నేటిధాత్రి :**
మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో ఏబీవీపీ నాయకుల ఆధ్వర్యంలో డీఈవో దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి ప్రశాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. గత ప్రభుత్వాలలో ఎలాంటి సమస్యలు అయితే ఉన్నాయో అవే సమస్యలు ఇంకా ఉన్నాయన్నారు. పేద, మధ్యతరగతి గ్రామీణ విద్యార్థులు అనేక మంది ప్రభుత్వ పాఠశాలలో ఉన్నరని, పరిస్థితులకు భయపడి వారి తల్లి దండ్రులు వారి పిల్లలను ప్రైవేట్ స్కూల్లో చది వించడానికి మొగ్గు చూపుతున్నారన్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలు కళాశాలల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో పేద మధ్యతరగతి కుటుంబాలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నాయన్నారు. వెంటనే విద్యాశాఖ మంత్రి నియామకం చేసి గత ప్రభుత్వాల తప్పిదాలను ఈ ప్రభుత్వం చేయకుండా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సంపత్ భాను అఖిల్ అక్షయ్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో స్థానిక ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ అసైన్డ్ ల్యాండ్ కమిటీలో ఆర్డీవో సభ్యత్వ అధికారులు ఉన్నప్పటికీ తాను చెప్పిందే వేదంగా కేటీఆర్ పరిపాలన సాగించారని ప్రభుత్వ అధికారులను భయపాత్రులకు గురిచేసి సబ్బండ వర్గాలను మోసం చేసి స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ అధికార దుర్వినియోగానికి పాల్పడి వేలాదిఎకరాల అసైన్డ్ భూమిని తన అనుచరులకు కట్టపెట్టాడని ఆర్డీవోకు ఆర్టిఏ యాక్టివ్ ప్రకారం దరఖాస్తు చేస్తే ఆదర్శ వివాహాలుచేసుకున్న వారికి ఇక్కడ కూడా భూమి ఇవ్వలేదని మరి కేటీఆర్ పిఏకు ఆదర్శ వివాహంతో 5 ఎకరాల భూమిని ఎలా కట్టబెట్టారు ఆ సైన్స్ కమిటీ ప్రకారం సంబంధిత గ్రామ పంచాయతీ తీర్మానం చేసి ఆర్డీవోకు. పంపిస్తే విచారణ చేసి భూమి కేటాయించాలని అలాంటి నిబంధనలు పాటించకుండా ఐదు మండలాల్లో వందల ఎకరాల భూమిని తన అనుచరులకు కట్టబెట్టారని తమ గుమస్తా పత్రికలో పనిచేసే విలేకరులకు రెండు ఎకరాల చొప్పున అసైన్డ్ భూమిని కట్టబెట్టడం చెప్పాలని మీ పేపర్లో పనిచేసే వాళ్లే నిజమైన విలేకరుల మిగతా పేపర్లో పనిచేసేవారు విలేకరులు కాదా అర్హులైన అందరి విలేకరులకు రెండు ఎకరాల భూమి చొప్పున కేటాయించాలని నువ్వు తప్పు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపణలు చేస్తే ఊరుకోమని మీ తరపున ఎవరికైతే భూమిని కేటాయించారోవాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేదంటే కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తామని మిగతా విలేకరులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని ఈ సందర్భంగా తెలియజేశారు.
ఇట్టి విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి ఎంపిటిసి బైరీ నేని రాము తంగళ్ళపల్లి పట్టణ అధ్యక్షులు నర్సింగం బీసీ సెల్ అధ్యక్షులు మల్లేశం సోషల్ మీడియా అధ్యక్షులు గడ్డం మధుకర్ నియోజకవర్గ యువత అధ్యక్షులు చుక్క శేఖర్ ప్రశాంత్ తిరుపతి సత్తు శ్రీనివాస్ రెడ్డి ఆరెపల్లి బాలు మీరాల శ్రీనివాస్ చందు శ్రీనివాస్ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి ఆర్టీసీ డీఎంపై ఆర్ఎం కు ఫిర్యాదు



**వనపర్తి నేటిధాత్రి :**
వనపర్తి డిపో మేనేజర్ పై పట్టణ బిజెపి ఆధ్వర్యంలో రీజినల్ మేనేజర్ శ్రీదేవి కి ఫిర్యాదు చేశామని పట్టణ బిజెపి అధ్యక్షులు బచ్చు రామ్ రాయన్న సాగర్ రాజనగరం రవి అనిల్ కుమార్ గౌడ్ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు . వనపర్తి ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఆర్టీసీకి సంబంధించిన షాపులు అద్దెకి ఇచ్చారని దుర్వినియోగం చేస్తున్నారని డీఎం పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కిరాయిల వల్ల ఆర్టీసీ షాపులకు వచ్చే ఆదాయం బస్టాండ్‌ను అభివృద్ధి చేసుకొనుటకు అవకాశం ఉన్నదని వారు పేర్కొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నుండి ప్రజావాణి కార్యక్రమం




**చిట్యాల, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమము ప్రతి సోమవారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలు జారీ చేశారని, తాహశీల్దార్ మహమ్మద్ కాజా మైయినోద్దీన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు, కావున చిట్యాల మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహించబడును, కావున మండల ప్రజలు ఇట్టి అవకాశమును వినియోగించుకొని భూ సమస్యలపై దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరినారు.

# నియోజకవర్గ జర్నలిస్టులకు ద్రోహం చేసిన పాడి కౌశిక్ రెడ్డి

## జర్నలిస్టుల పేరుతో తన అనుచరులకు, అనర్హులకు ఇండ్ల స్థలాలను కేటాయించిన కౌశిక్ రెడ్డి.




**జమ్మికుంట, నేటిధాత్రి :**
జమ్మికుంట జర్నలిస్టు కానీ అనర్హులకు తన అనుచరులకు జర్నలిస్టుల పేరుతో ఇల్లు, ఇళ్ల స్థలాలు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కేటాయించారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరికెళ్ల భాను చందర్ అన్నారు. శుక్రవారం రోజున టి డబ్ల్యూ ఎఫ్ జమ్మికుంట ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నియోజవర్గ కమిటీ సమావేశం నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు సౌడమల్ల.యోహాన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరికెళ్ల భానుచందర్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, రైల్వే పాసులు పునఃప్రారంభం సౌకర్యం వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని అన్నారు. స్థానికంగా హుజురాబాద్ నియోజకవర్గం లో వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఎమ్మెల్యే ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా మోసం చేశారని దీనిపైన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్, డిపిఆర్ఓ విచారణ చేపట్టి అర్హులైన వారికి ఇండ్లు ఇళ్ల స్థలాలు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు. సౌడమల్ల యోహాన్, అరికెళ్ల భానుచందర్, ప్రధాన కార్యదర్శి అయిత రాధాకృష్ణ, ఉపాధ్యక్షుడు ఏబూషి సంపత్, ఖాజా ఖాన్, దొడ్డే రాజేంద్రప్రసాద్, శ్రీకాంత్, కొప్పుల శ్రీరామ్, రవికృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పీవీ నరసింహారావు జయంతి వేడుకలు

## జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ముత్తారం, నేటిధాత్రి :**
ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని బహుభాష కోవిదులు స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ పీవీ నరసింహారావు చేసిన సేవలను కొనియాడారు.. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు వాజిద్ పాష, ఓ బిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు అనుము సమ్మయ్య, సోషల్ మీడియా ముత్తారం మండల ఇన్చార్జ్ కోల విజయ్, కో కో ఆర్డినేటర్ బైరి రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లినేని బుచ్చంరావు, అమ్ము వెంకటస్వామి,గుడి కొండల్ రెడ్డి,వెల్మరెడ్డి శ్రీనివాసరెడ్డి,, చేరాల వెంకటయ్య,చల్ల సది, ఆకోజు అశోక్,జక్కుల రమేష్, అనుము రామస్వామి, బాలసాని రాజ్ కుమార్,రాపెల్లి సురేందర్ తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా పీవీ జయంతి వేడుకలు

## వెంటనే పీవీ జిల్లా ఏర్పాటు చేయాలి



**హుజురాబాద్, నేటిధాత్రి :**
భారతదేశ మాజీ ప్రధాని,బహుభాషా కోవిదుడు,ఆర్థిక సంస్కరణల కర్త పీవీ నరసిం హారావు 103వ జయంతి ఉత్సవం పివి హుజురాబాద్ జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఘనంగా నిర్వహించారు. ముందుగా పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా సాధన జేఏసీ కన్వీనర్ బీమోజు సదానందం మాట్లాడుతూ హుజురాబాద్ లో పీవీ నరసింహారావు ఉన్నత విద్యను అభ్యసించి ఈ ప్రాంతానికి వన్నె తెచ్చారని అన్నారు. హుజురాబాద్ నుండి ఢిల్లీ వరకు తన ప్రస్థానాన్ని కొనసాగించారు. హుజురాబాద్ పాత తాలూకా గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పరిపాలన కేంద్రంగా ఉండేదని ఈ ప్రాంతం చుట్టుపక్కల ఉన్న 14 మండలాలకు అనుకూలంగా ఉంతుంది. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పీవీ నరసింహారావు పేరుతో హుజురాబాద్ ను జిల్లాగా చేస్తామని హామీ ఇచ్చారు. కావున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని పీవీ నరసింహారావు పేరుతో హుజురాబాద్ ను వెంటనే జిల్లాగా ప్రకటించి ఈ ప్రాంత ప్రజలకు పివి కున్న అనుబంధాన్ని మరింత అభివృద్ధి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సైదాపూర్ మాజీ ఎంపీపీ పొడిశెట్టి వెంకట రాజం,తాటిపల్లి రాజన్న,డాక్టర్ విష్ణు దాస్,గోపాలరావు, వేల్పుల రత్నం,చ ందుపట్ల జనార్ధన్,తునికి సమ్మయ్య,డాక్టర్ తడికమళ్ళ శేఖర్,సంద్యేలా వెంకన్న,అన్నాడి సత్తి రెడ్డి,రాం సారయ్య,రాం రాజేశ్వర్,ఠాకూర్ శివ దయాల్ సింగ్, ఎలబోతారం మాజీ సర్పంచ్ నమిండ్ల రవీందర్,కొయ్యడ అంజి,మార్త రవీందర్,లంక దాసరి కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలపై కేపీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పాదయాత్ర

**కూకట్పల్లి, నేటిధాత్రి :**
29 శనివారం రోజున ఉదయం 6 గంటలకు అంజయ్య నగర్ సంబంధించిన, నెలకొన్న సమస్యల పరిష్కారం నిమిత్తము కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ బండి రమేష్ పాదయాత్ర చేయడం జరుగుతుం ది. తధానంతరం భరత్ నగర్ కాలనీ ఇత ర అనుబంధ కాలని మహేశ్వరినగర్,శక్తి నగర్,సర్దార్ పటేల్ నగర్,జేపీ నగర్ సంక్షేమ సంఘం నాయకులకు,సీనియర్ సిటిజెన్ అసోసియే షన్ సభ్యులకు,మ హేళా సంఘం,యువజన సంఘం నాయ కులకు,కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు అభిమానులకు శ్రేయోభిలాషుల కు మిత్రులకు నమ స్తే కాలానికి సంబంచి న నెలకొన్న సమస్యలు పరిష్కారము నిమిత్తము రేపు ఉద యం 8.00 లకు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పాద యాత్ర చేయ దము జరుగుతుంది కావున ప్రతి ఒక్క రూ ఈ కార్యక్రమంలో స్థానిక సమస్యల గురించి వారి దృష్టికి తీసుకు వచ్చి సంబం ధిత అధికారులు దృష్టికి ముఖ్యంగా ప్రధా న రహదారి గురించి మిగితా సమ స్యలు పరిష్కారము నిమిత్తము రేపు ఉదయం ప్రతి ఒక్కరు పాల్గొన వలసిందిగా మా బాల నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఈ సమాచారం వెలువడింది.




# కోహ్లీకి అండగా నిలిచిన రోహిత్,

జార్జ్‌టౌన్, టీ20 వరల్డ్‌కప్‌లో ఇండియా ఫైనల్లోకి ప్రవేశించినా.. విరాట్ కోహ్లీ ఫామ్ మాత్రం కలవరపెడుతోంది. ఇప్పటి వరకు టోర్నీలో అతను ఏడు ఇన్నింగ్స్‌ల్లో కేవలం 75 రన్స్ మాత్రమే చేశాడు. ఈ నేపథ్యంలో కోహ్లీ బ్యాటింగ్‌పై విమర్శలు వస్తున్నాయి. ఈ యేటి ఐపీఎల్‌లో అత్యధికంగా 741 రన్స్ చేసిన కోహ్లీ.. టీ20 వరల్డ్‌కప్‌లో మాత్రం దారుణంగా విఫలం అయ్యాడు. దీంతో అతను భవిష్యత్తుపై ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి.



# భారత ఇన్నింగ్స్‌కు వర్షం అంతరాయం

ప్రొవిడెన్స్ స్టేడియం లో భారత ఇన్నింగ్స్‌కు వర్షం అంతరాయం కలిగించింది. 8 ఓవర్లు ముగిశాక చినుకులు షురూ అయ్యాడు. దాంతో, ఇరుజట్ల ఆటగాళ్లు డగౌటకు పరుగెత్తారు. అప్పటికీ టీమిండియా స్కోర్.. 65/2. కెప్టెన్ రోహిత్ శర్మ(37), సూర్యకుమార్ యాదవ్ 13 పరుగులతో ఆడుతున్నారు. వీళ్లిద్దరూ మూడో వికెట్‌కు 25 రన్స్ జోడించి జట్టును పటిష్ట స్థితిలో నిలిపారు. టాస్ ఓడిన భారత్‌కు శుభారంభం లభించిందని మురిసే లోపు విరాట్ కోహ్లీ(9) ఔటయ్యాడు. టాప్లే వేసిన రెండో ఓవర్లో సిక్సర్‌తో టచ్‌లోకి వచ్చినట్టటే కనిపించినా వికెట్ పారేసుకున్నాడు. ఇక టోర్నీ ఆసాంతం దంచేసిన రిషభ్ పంత్(4) సామ్ కరన్ వేసిన ఆరో ఓవర్లో సులువైన క్యాచ్ ఇచ్చేసి వెనుదిరిగాడు. ఆ తర్వాత వచ్చిన సూర్యకుమార్ అండగా రోహిత్ భాగస్వామ్యం నెలకొల్పే పనిలో ఉన్నాడు.




# చరిత్రను తిరగరాసిన అమ్మాయిలు

భారత మహిళా క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. టెస్టు క్రికెట్‌లో అత్యధిక స్కోర్‌తో రికార్డులు బద్ధలు కొట్టేసింది. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న ఐకైక టెస్టులో తొలి రోజే ఐదొందలు బాదేసింది. చెపాక్ స్టేడియంలోడాషింగ్ ఓపెనర్ షఫాలీ వర్మ(205) డబుల్ సెంచరీతో చెలరేగగా.. వన్డే సిరీస్‌లో రెండు సెంచరీలతో మెరిసిన స్మృతి మంధనా(149) శతక గర్జన చేసింది. జెమీమా రోడ్రిగ్స్(55) సైతం అర్ధ సెంచరీతో కదం తొక్కగా ఆటముగిసే సరికి టీమిండియా 4 వికెట్ల నష్టానికి 525 రన్స్ కొట్టింది. వన్డే సిరీస్‌లో సఫారలను వైట్ వాష్ చేసిన టీమిండియా చెపాక్‌లో టాస్ గెలిచింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ బ్యాటింగ్ తీసుకోవడంతో ఓపెనర్లు దక్షిణాఫ్రికా బౌలర్లను చితక్కొట్టారు. స్మృతి మంధనా(149) సెంచరీతో మెరవగా.. షఫాలీ డబుల్ సెంచరీతో అదరగొట్టింది. వీళ్లిద్దరూ తొలి వికెట్‌కు 292 రన్స్ జోడించి ఆల్‌టైమ్ రికార్డు బద్దలు కొట్టేశారు. దక్షిణాఫ్రికా బౌలర్లను ఉతికారేస్తూ లేడీ సెహ్వాగ్ షఫాలీ అంతర్జాతీయ క్రికెట్‌లో తొలి ద్విశతకాన్ని నమోదు చేసింది. చివరకు 205 పరుగుల వద్ద రనౌట్ అయింది. అప్పటికీ టీమిండియా స్కోర్.. 411/3.

## ఐదో వికెట్‌కు 75 రన్స్

షాఫాలీ ఔటయ్యాక వచ్చిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(42 నాటౌట్), జెమీమా రోడ్రిగ్స్(55)తో కలిసి వేగంగా ఆడింది. హాఫ్ సెంచరీ తర్వాత రోడ్రిగ్స్ వెనుదిరిగినా.. రీచా ఘోష్(43 నాటౌట్) జతగా హర్మన్‌ప్రీత్ సఫారీ బౌలర్లపై విరుచుకుపడి జట్టు స్కోర్ 500 దాటించింది. వీళ్లిద్దరూ ఐదో వికెట్‌కు 75 రన్స్ జోడించడంతో తొలి రోజు ఆటముగిసే సరికి 4 వికెట్ల నష్టానికి 525 పరుగులు చేయగలిగింది.




# కిరణ్ పహల్‌కు ఒలింపిక్ బెర్తు..




పంచకుల(హర్యానా): ప్రతిష్మాత్మక పారిస్ ఒలింపిక్స్‌కు భారత యువ అథ్లెట్ కిరణ్ పహల్ అర్హత సాధించింది. జాతీయ ఇంటర్ స్టేట్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో భాగంగా గురువారం జరిగిన మహిళల 400మీటర్ల రేసును 50.92 సెకన్లలోము గించడం ద్వారా విశ్వక్రీడల బెర్తు దక్కించుకుంది. ఇదే పోటీలో పాల్గొన్న దేవిఅనిబ (53.44సె), స్నేహ (53.51సె) వరుసగా తర్వాతి స్థానాల్లో నిలిచారు. 400మీటర్ల విభాగంలో అర్హత మార్క్‌ను 50.95సెకన్లుగా నిర్ణయించగా, కిరణ్ తన వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది.



# నేటి నుంచి భారత్, దక్షిణాఫ్రికా తొలి పోరు

ఎచెన్నై: భారత్, దక్షిణాఫ్రికా మధ్య టెస్టు పోరుకు రంగం సిద్ధమైంది. గురువారం నుంచి ఇరు జట్ల మధ్య ఏకైక టెస్టు మ్యాచ్‌కు తెరలేవనుంది. దాదాపు పదేండ్ల తర్వాత తొలిసారి తలపడుతున్న పోరులో ఎలాగైనా ఆధిపత్యం చెలాయించాలని రెండు జట్లు పట్టుదలతో ఉన్నాయి. మూడు వన్డేల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన హర్మన్‌ప్రీత్‌కౌర్ సారథ్యంలోని టీమ్‌ఇండియా జోరు మీదుంటే..సుదీర్ఘ ఫార్మాట్‌లో దీటైన పోటీనిచ్చేందుకు సఫారీలు సై అంటున్నారు. పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లో సత్తాచాటిన పలువురు యువ క్రికెటర్లు టీమ్‌ఇండియా తరఫున అరంగేట్రం చేయనున్నారు. స్వదేశం వేదికగా చివరిసారి ఇంగ్లండ్, ఆస్ట్రేలియాతో ఆడిన రెండు టెస్టుల్లో భారత్ చిరస్మరణీయ విజయాలు సాధించింది. ఇదిలా ఉంటే నాయక ద్వయం హర్మన్‌ప్రీత్, మందన సూపర్‌ఫామ్‌మీద ఉండటం భారత్‌కు కలిసిరానుంది.

# ధోనీ కొత్త హెయిర్ స్టైల్

టీమ్ ఇండియా మాజీ కెప్టెన్, మిస్టర్ కూల్ మహేంద్ర సింగ్ ధోనీ గురించి ప్రత్యేక పరిచం అక్కర్లేదు. తన ఆటతీరుతో పాటు సింప్లిసిటీతో ప్రపంచ వ్యాప్తంగా అభిమానుల్ని సొంతం చేసుకున్నాడు. ఆయన ఫ్యాన్ ఫాలోయింగ్ వేరే లెవల్ అని చెప్పొచ్చు. ఇక ధోనీ హెయిర్ స్టైల్ (%్ఘ్రుఅతీర్‌ఎశ్రీవ%) గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. ధోనీ ఎప్పుడూ డిఫరెంట్ హెయిర్ స్టైల్స్‌తో అభిమానుల్ని ఖుషీ చేస్తుంటాడు. ఇక ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌లో లాంగ్ హెయిర్‌తో ఉన్న ధోనీ.. ఇప్పుడు కొత్త లుక్ లోకి మారిపోయాడు. హెయిర్ మొత్తం కట్ చేసి యంగ్ లుక్‌లో దర్శనమిస్తున్నాడు. కొత్త లుక్‌లో 42 ఏళ్ల ధోనీ 18 ఏళ్ల యువకుడిగా కనిపిస్తు న్నాడు. ధోనీ కొత్త లుక్‌కు సంబంధించిన ఫొటోలను ప్రముఖ హెయిర్ స్టయిలిస్ట్ ఆ లిమ్ హకిమ్ తన ఇన్‌స్టాలో అప్‌లోడ్ చేశాడు. 'మన యంగ్ డైనమిక్ అండ్ హ్యాండ్‌సమ్ మహేంద్ర సింగ్ ధోనీ' అంటూ ఫొటోలకు క్యాప్షన్ ఇచ్చాడు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇవి చూసిన ఫ్యాన్స్ 'హీరోలా ఉన్నావ్..', 'లుక్ అదిరిపోయింది..' అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

## ఇంత హెయిర్ మెయిన్‌టెయిన్ చేయడం అంత ఈజీ కాదు..

కాగా, ఇటీవలే ఓ యాడ్ షూట్ కోసం ధోనీ లాంగ్ హెయిర్ పెంచుకున్న విషయం తెలిసిందే. అప్పుడు తన హెయిర్ స్టైల్స్ వల్ల కలిగే ఇబ్బందుల గురించి మిస్టర్ కూల్ ఓ ఇంటర్వ్యూలో వివరించారు. 'ఫ్యాన్స్ ఇష్టపడుతున్నారని లాంగ్ హెయిర్ పెంచుకుంటున్నా. అయితే యాడ్స్ షూటింగ్ కోసం రెడీ అవ్వడానికి లాంగ్ హెయిర్ వల్ల ఆలస్యం అవుతోంది. గతంలో 20 నిమిషాల్లో మేకప్ పూర్తి అయ్యేది. కానీ ఇప్పుడు రెడీ అవ్వడానికి గంట అయిదు నిమిషాల నుంచి గంట పది నిమిషాల వరకు సమయం పడుతోంది. మేకప్ కోసం అంతసేపు కుర్చీలో కూర్చొని ఉండటం బోరింగ్‌గా అనిపిస్తోంది. కానీ నా ఫ్యాన్స్ అందరూ హెయిర్ స్టైల్ బాగుందని చెబుతున్నారు. ఇంత హెయిర్ మెయిన్‌టెయిన్ చేయడం అంత ఈజీ కాదు. ఫ్యాన్స్ కోసం మరి కొంతకాలం ఇలానే ఉంచడానికి ప్రయత్నిస్తా. ఏదో ఒక మంచి రోజు చూసి కట్ చేస్తా' అంటూ చెప్పుకొచ్చారు. మైదానంలో తన బ్యాటింగ్‌తో అందరినీ ఆకట్టుకున్న ధోనీ.. ప్రస్తుతం క్రికెట్‌కు దూరంగా ఉంటున్న విషయం తెలిసిందే. కేవలం ఐపీఎల్ (%ఖూా%) సీజన్‌లో మాత్రమే ఆడుతున్నాడు. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు ఆడుతున్నారు. ఐపీఎల్ మినమా మిగతా టైమ్‌లో తన విలువైన సమయాన్ని ఫ్యామిలీ, ఫ్రెండ్స్ కోసం కేటాయిస్తుంటారు. ఇక ధోనీ నిత్యం సామాజిక మాధ్యమాల ద్వారా అభిమానులతో టచ్‌లో ఉంటున్నారు.



# చరిత్ర సృష్టించిన హిట్‌మ్యాన్

పొట్టి ప్రపంచ కప్‌లో దంచేస్తున్న భారత కెప్టెన్ రోహిత్ శర్మ మరో రికార్డు ఖాతాలో వేసుకున్నాడు. ఐసీసీ టోర్నీ నాకౌట్ మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ బాదిన టీమిండియా తొలి సారథిగా రోహిత్ చరిత్ర సృష్టించాడు. గయానాలో ఇంగ్లండ్‌తో జరిగిన సెమీఫైనల్లో హిట్‌మ్యాన్ వీరకొట్టుడు కొట్టాడు. ఇంగ్లీష్ బౌలర్లను అలవోకగా ఎదుర్కొన్న రోహిత్ సూపర్ అర్ధ సెంచరీ (57)తో జట్టును పటిష్ట స్థితిలో నిలిపాడు. కెప్టెన్‌గా హిట్ అయిన రోహిత్ జట్టును ఏకంగా మూడు ఐసీసీ ఫైనల్స్‌కు తీసుకెళ్లాడు. దాంతో, న్యూజిలాండ్ క్రికెటర్ కేన్ విలియమ్సన్ సరసన నిలిచాడు. కేన్ మామా సారథ్యంలో కివీస్ డబ్ల్యూటీసీ, వన్డే, టీ20 వరల్డ్ కప్ ఫైనల్స్‌కు చేరింది. రోహిత్ సారథ్యంలో వరుసగా మూడో ఐసీసీ ఫైనల్స్ ఆడుతున్న టీమిండియా 11 ఏండ్ల ట్రోఫీ కలకు ఒక్క అడుగు దూరంలో నిలిచింది.

## ఈసారి ట్రోఫీ వదలొద్దని

హిట్‌మ్యాన్ కెప్టెన్సీలో అదరగొడుతున్న భారత్ నిరుడు ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ), వన్డే వరల్డ్ కప్ ఫైనల్స్ ఆడింది. ఇప్పుడు జూన్ 29న దక్షిణాఫ్రికాతో టైటిల్ పోరులో టీమిండియా తలపడనుంది. అయితే.. టెస్టు గదతో పాటు వన్డే ప్రపంచ కప్‌ను ఆస్ట్రేలియాకు అప్పగించిన భారత్ ఈసారి ట్రోఫీని వదలొద్దనే పట్టుదలతో ఉంది.

టీ20 వరల్డ్ కప్‌లో పరుగుల దాహంతో ఉన్న రోహిత్ టీమిండియాకు గెలుపు తోవ చూపిస్తున్నాడు. ఓపెనర్‌గా చితక్కొడుతున్న అతడు అతడు తాజాగా అన్ని ఫార్మట్లలో 5 వేల పరుగులు కొట్టిన ఐదో కెప్టెన్‌గా రోహిత్ మరో మైలురాయికి చేరువయ్యాడు. ప్రస్తుతం ఈ విధ్వంసక ఓపెనర్ ఖాతాలో 5,013 పరుగులు ఉన్నాయి.

## టాప్‌లో కోహ్లీ

హిట్‌మ్యాన్ కంటే ముందు మాజీ కెప్టెన్లు మహ్మద్ అజారుద్దీన్, సౌరభ్ గంగూలీ, ఎంఎస్ ధోనీ (%మీ ఐష్ట్రశీఅఱ%), విరాట్ కోహ్లీ (%ఎఱతీa్ ఖశీష్ట్రశ్రీఱ%)లు ఈ మైలురాయిని అధిగమించారు. ఈ జాబితాలో కోహ్లీ 12,883 పరుగులతో టాప్‌లో కొనసాగుతున్నాడు. ఇక ధోనీ 11,207 రన్స్‌తో రెండో స్థానంలో నిలిచాడు. అజారుద్దీన్ 8,095 పరుగులు సాధించగా.. దాదా 7,643 రన్స్ కొట్టాడు.








# మరో ఓటీటీ ప్లాట్‌ఫాంలో ఫహాద్ ఫాసిల్ ఆవేశం

ఈ ఏడాది విడుదలై గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచిన మాలీవుడ్ సినిమాల్లో ఒకటి ఆవేశం పాపులర్ మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ లీడ్ రోల్‌లో నటించాడు. రోమాంచం ఫేం జీతూ మాధవన్ డైరెక్షన్‌లో యాక్షన్ కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కింది. ఏప్రిల్ 11న విడుదలైన ఈ చిత్రం తొలి రోజు నుంచి పాజిటివ్ టాక్‌తో స్ట్రీనింగ్ అవుతూ.. నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. రూ.30 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం రూ.150 కోట్లకు గ్రాస్ సాధించిన మాలీవుడ్ మూవీగా అరుదైన రికార్డు సొంతం చేసుకుంది. కాగా థియేటర్లను షేక్ చేసిన ఆవేశం పాపులర్ డిజిటల్ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైమ్ వీడియోలో సందడి చేస్తోంది. కాగా ఈ సినిమాకు మరింత ఎక్కువ మంది ప్రేక్షకులకు చేరువ చేసేందుకు జియో సినిమాలో కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు మేకర్స్. ఆవేశం హిందీ వెర్షన్ ఇంగ్లీష్ సబ్ టైటిల్స్‌తో అందుబాటులో ఉంది. మరి ఈ సినిమాకు నాన్ మలయాళీస్ నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ చిత్రాన్ని నజ్రియా నజీమ్ నిర్మించింది. పులిమురుగన్, బాహు బలి 2, లూసిఫర్, కేజీఎఫ్ 2, జైల ర్, ఆర్‌డీఎక్స్, లియో, ప్రేమలు, మంజుమ్మెల్ బాయ్స్, ది గోట్‌లైఫ్ సినిమాల తర్వాత ఈ మైల్‌స్టోన్ చేరుకున్న 12వ సినిమాగా ఇప్పటికే ఓ రికార్డు ఆవేశం ఖాతాలో ఉంది. ఫహద్ ఫాసిల్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడు. వీటిలోతెలుగు పాన్ ఇండియా ప్రాజెక్ట్ పుష్ప ది రూల్.. తమిళంలో మారీసన్,వెట్టయియాన్ చిత్రాలు న్నాయి.






# స్టేజ్ 3 బ్రెస్ట్ క్యాన్సర్‌తో బాధపడుతున్న హీనా ఖాన్

హిందీ బుల్లితెర నటి హీనా ఖాన్ తన అభిమానులకు షాకింగ్ న్యూస్ చెప్పారు. తాను స్టేజ్ 3 బ్రెస్ట్ క్యాన్సర్ (%ఘ్ముస్త్రవ 3 ఎతీమ్ఘర్ తో బాధపడుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఇన్‌స్టా వేదికగా అధికారిక ప్రకటన విడుదల చేశారు. 'హలో అందరికీ.. నన్ను ప్రేమించే, అభిమానించే ప్రతి ఒక్కరితో ఓ ముఖ్యమైన వార్తను పంచుకోవాలనుకుంటున్నాను. నేను స్టేజ్ 3 బ్రెస్ట్ క్యాన్సర్‌తో బాధపడుతున్నాను. ఇది సవాలుతో కూడుకున్న సమయం. అయినప్పటికీ నేను చాలా బలంగా ఉన్నాను. ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్నాను. దీన్నుంచి త్వరగా బయటపడతానని బలంగా నమ్ముతున్నాను. ఇలాంటి కష్ట సమయంలో నాపై గౌరవం ఉంచి గోప్యతకు భంగం కలిగించొద్దని మీ అందరినీ కోరుతున్నా. ఆ దేవుడి దయ, కుటుంబసభ్యుల ఆశీస్సులతో నేను పూర్తి ఆరోగ్యంగా ఉంటానని నమ్ముతున్నాను' అంటూ రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. ఇది చూసిన పలువురు సెలబ్రిటీలు, అభిమానులు హీనా ఖాన్ త్వరగా కోలుకోవాలంటూ కామెంట్స్ పెడుతున్నారు. కాగా, హిందీ టీవీ ఇండస్ట్రీలో హీనా ఖాన్ ఓ పాపులర్ నటి. 'యే రిష్తా క్యా కెహ్లాతా హై' సీరియల్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్న హీనా.. కసౌటి జిందగీ కే, నాగిన్ (5వ సీజన్) సీరియల్స్‌లో ముఖ్యపాత్రలు పోషించింది. హిందీ బిగ్‌బాస్‌లోనూ అలరించింది. ఖత్రోంకీ ఖిలాడీ సీజన్ 8 రియాల్టీ షోలో నటించింది. ప్రస్తుతం అమెజాన్ మినీ టీవీలో ప్రసారమవుతున్న 'నామాకూల్' అనే వెబ్ సిరీస్‌లో నటిస్తోంది.

# ఫైనల్‌గా సూర్య కంగువ విడుదలపై క్లారిటీ




కోలీవుడ్ స్టార్ హీరో సూర్య వరుస సినిమాల అప్‌డేట్స్‌తో అభిమానుల్లో జోష్ నింపుతున్నాడు. ఈ స్టార్ హీరో కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రాల్లో ఒకటి కంగువ సూర్య 42 ప్రాజెక్ట్‌గా పీరియాడిక్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీని శివ డైరెక్ట్ చేస్తున్నాడు. మేకర్స్ లాంచ్ చేసిన కంగువ గ్లింప్స్ వీడియో, పోస్టర్లు నెట్టింట సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. కాగా ఈ చిత్రం ఎప్పుడు విడుదల అవుతుందనే దానిపై ఏదో ఒక న్యూస్ నెట్టింట చక్కర్లు కొడుతూనే ఉన్నా.. అధికారిక ప్రకటన మాత్రం బయటకు రాలేదు. తాజాగా కంగువ రిలీజ్ డేట్‌పై క్లారిటీ ఇచ్చారు మేకర్స్. కంగువ దసరా కానుకగా థియేటర్లలో సందడి చేయనుంది. ఈ చిత్రాన్ని 2024 అక్టోబర్ 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ఇన్నాళ్లుగా నెలకొన్న సస్పెన్స్‌కు తెర దించడంలో ఆనందంలో ఎగిరిగంతేస్తున్నారు అభిమానులు. ఇప్పటికే లాంచ్ చేసిన పోస్టర్‌లో సూర్య ఓ వైపు వారియర్‌గా కత్తి పట్టుకుని.. మరోవైపు స్టైలిష్ లుక్‌లో మ్యాజిక్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాడు.. కంగువలో దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. కంగువ 3డీ ఫార్మాట్‌లో కూడా విడుదల కానుంది. రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ ఈ మూవీకి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. సూర్య, బాబీడియోల్ మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాకే హైలెట్‌గా నిలువబోతున్నాయని చెప్పకనే చెబుతోంది.



# కల్యాణ్‌రామ్ మెరుపు?

హీరో కల్యాణ్‌రామ్ త్వరలో 'మెరుపు'లా రానున్నారా? అంటే ఫిల్మ్ వర్గాలు అవుననే అంటున్నాయి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో ఆయన నటిస్తున్న చిత్రానికి 'మెరుపు' అనే టైటిల్‌ని ఖరారు చేసినట్టు విశ్వసనీయ సమాచారం. త్వరలోనే అధికారిక ప్రకటన రానుందని తెలుస్తున్నది. గతంలో రామ్‌చరణ్ హీరోగా ధరణి దర్శకత్వంలో మొదలైన ఓ చిత్రానికి ఇదే టైటిల్ అనుకున్నారు. అయితే.. ఆ సినిమా మధ్యలోనే ఆగిపోయింది. తర్వాత కూడా ఎవరూ ఆ టైటిల్‌తో సినిమా చేయలేదు. ఇన్నాళ్లకు కల్యాణ్‌రామ్‌కు ఆ టైటిల్ కుదిరింది. ముప్పా వెంకయ్య చౌదరి, ముప్పా అశోక్ వర్ధన్, సునీల్ బలుసు కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రంలో సాయి మంజ్రేకర్ కథానాయిక. మహేశ్ 'సరిలేరు నీకెవ్వరు' తర్వాత మళ్లీ విజయశాంతి ఇందులో నటిస్తున్నారు. ఇందులో ఆమె వైజయంతీ ఐపీఎస్‌గా పోలీస్ అధికారి పాత్ర పోషిస్తుండటం విశేషం. భారీ విరామం తర్వాత విజయశాంతిని మళ్లీ పోలీస్ డ్రెస్‌లో చూడబోతున్నామన్నమాట. కల్యాణ్‌రామ్ పాత్ర కూడా ఇందులో పవర్‌ఫుల్‌గా ఉండబోతున్నదట. కార్పొరేట్ లుక్‌తో ట్రెండ్ స్టైల్‌గా ఆయన ఇందులో కనిపించనున్నారని మేకర్స్ చెబుతున్నారు.

# ఇండియన్ 2కు సైన్ చేయడానికి ప్రేరణ అదే



పాన్ ఇండియా మూవీ ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ సినిమాల్లో ఒకటి ఇండియన్ 2 కమల్‌హాసన్ -శంకర్ క్రేజీ కాంబోలో భారతీయుడుకు సీక్వెల్‌గా తెరకెక్కుతోంది. కమల్‌హాసన్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా జులై 12న తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో విడుదల కానుంది. ఇప్పటికే లాంఛ్ చేసిన ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. కాగా ప్రమోషనల్ ఈవెంట్‌లో ఇండియన్ 2 చేయడానికి కారణమేంటో చెప్పాడు. నేను ఇండియన్ 2కు సంతకం చేయడానికి అతిపెద్ద ప్రేరణ వాస్తవానికి ఇండియన్ 3. ఇందులో నేను సేనాపతి తండ్రిగా కూడా నటిస్తున్నా. శంకర్ చాలా ఆత్మ విశ్వాసం గల వ్యక్తి అని నాకు తెలుసు. కానీ భారతీయుడు, కమల్‌హాసన్‌కు అభిమానిగా శంకర్‌కున్న విశ్వాసం ఆశ్చర్యపరుస్తుందన్నాడు కమల్ హాసన్. ఇండియన్ 2, ఇండియన్ 3 షూటింగ్స్ ఒకేసారి జరిపినట్టు ఇప్పటికే వార్తలు రాగా.. ఉలగనాయగన్ తాజా కామెంట్స్ ఇండియన్ ఫ్రాంఛైజీ సినిమాలపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. ఇండియన్ 2 నుంచి మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తోంది. పాన్ ఇండియా కథాంశంతో తెరకెక్కుతున్న ఈ మూవీలో ఎస్‌జే సూర్య, బాబీ సింహా, సిద్దార్థ్, సముద్రఖని, లెజెండరీ కమెడియన్ బ్రహ్మానందం, మధుబాల, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ -రెడ్ జియాంట్ మూవీస్‌పై ఉదయనిధి స్టాలిన్-సుభాస్కరన్ తెరకెక్కిస్తున్నారు.

# గేమ్ ఛేంజర్ దాదాపు పూర్తి.



రామ్‌చరణ్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 'గేమ్ ఛేంజర్' సినిమా అప్‌డేట్ వచ్చేసింది. 'ఇండియన్ %-% 2' ప్రమోషన్‌లో భాగంగా దర్శకుడు శంకర్ ఇచ్చిన ఓ తాజా ఇంటర్వ్యూలో 'గేమ్‌ఛేంజర్' గురించి మాట్లాడారు. ' 'గేమ్ ఛేంజర్' దాదాపుగా పూర్తయింది. ఇంకో పదిరోజుల షూటింగ్ మాత్రమే మిగిలివుంది. 'ఇండియన్-2' హడావిడి ముగియగానే, 'గేమ్ ఛేంజర్' పని మొదలుపెడతా. ఫైనల్ అవుట్‌పుట్ చూసుకొని పోస్ట్‌ప్రొడక్షన్ పనులు ప్రారంభిస్తా. సినిమాకు సంబంధించిన పనులన్నీ పూర్తయ్యాకే విడుదల తేదీ ప్రకటిస్తాం' అని తెలిపారు శంకర్. సమకాలీన రాజకీయ సమస్యలే ప్రధాన ఇతివృత్తంగా తీసుకొని శంకర్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో తండ్రీ కొడుకులైన రామ్‌నందన్, అప్పన్నలుగా రామ్‌చరణ్ ద్విపాత్రాభినయం చేస్తున్న విషయం తెలిసిందే. అంజలి, కైరా అద్వానీ కథానాయికలుగా నటిస్తున్న ఈ సినిమాలో శ్రీకాంత్, ఎస్.జె.సూర్య, సముద్రఖని, సునీల్ కీలకపాత్రధారులు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి మాటలు: సాయిమాధవ్ బుర్రా

# ఆ సినిమా రద్దుతో జాన్వీకపూర్ తమిళ ఎంట్రీకి బ్రేక్

కథానాయిక జాన్వీకపూర్‌కు దక్షిణాది అంటే ప్రత్యేకమైన అభిమానం. తన తల్లి శ్రీదేవి తరహాలోనే దక్షిణాదిలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవాలన్నది జాన్వీకపూర్ లక్ష్యంగా చెబుతారు. అందుకే ఇటీవలకాలంలో హిందీ చిత్రాలకంటే దక్షిణాదిపైనే దృష్టి పెడుతున్నది. తెలుగులో ఎన్టీఆర్, రామ్‌చరణ్ వంటి అగ్ర హీరోల చిత్రాల్లో అవకాశాలు సంపాదించుకొని అందరిని ఆశ్చర్యపరిచింది జాన్వీకపూర్. అయితే ఈ అమ్మడి తమిళ ఎంట్రీకి మాత్రం అనూహ్యంగా బ్రేక్ పడింది. వివరాల్లోకి వెళితే.. తమిళంలో సూర్య కథానాయకుడిగా 'కర్ణ' పేరుతో భారీ పాన్ ఇండియా పౌరాణిక చిత్రానికి సన్నాహాలు చేశారు. రాకేష్ ఓంప్రకాష్ మెహ్రా దర్శకుడు. ఈ చిత్రంలో జాన్వీకపూర్‌ను కీలక పాత్ర కోసం ఎంపిక చేశారు. కొద్ది రోజుల క్రితం ప్రీప్రొడక్షన్ వర్క్ కూడా మొదలుపెట్టారు. తాజా సమాచారం ప్రకారం ఈ ప్రాజెక్ట్‌ను రద్దు చేసినట్లు తెలిసింది. అనివార్య కారణాల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నామని చిత్ర బృందం పేర్కొంది. దీంతో జాన్వీకపూర్ తమిళ ఎంట్రీకి తాత్కాలికంగా బ్రేక్ పడినట్లయింది.

# మధుమేహులకు అనువైన సమ్మర్ డ్రింక్స్ ఇవే..!

మార్చిలోనే భానుడి ప్రతాపంతో ఎండ తాకిడి మొదలైంది. మధ్యాహ్న సమయంలో బయటకు రావాలంటే ప్రజలు భయపడే పరిస్థితి. వేసవి తాపం తీర్చుకునేందుకు జనం పండ్ల రసాలు వంటివి తీసుకోవడం సహజం. అయితే మధుమేహులు తమ షుగర్ లెవెల్స్ పెంచని సమ్మర్ డ్రింక్స్‌ను ఎంచుకోవడం మేలు. ఎలాంటి పరిస్థితులలోనూ పండ్ల నుంచి తీసిన రసాన్ని మధుమేహులు తీసుకోరాదని బెంగళూర్‌కు చెందిన డైటీషియన్ నిధి నిగం హెచ్చరిస్తున్నారు. ఫ్రూట్ జ్యూస్‌లో పండులో ఉన్నంత ఫైబర్ ఉండదని దీంతో వెనువెంటనే షుగర్ లెవెల్స్ పెరిగే ప్రమాదం ఉందని అన్నారు. అయితే ప్రత్యామ్నాయ సమ్మర్ పానీయాలతో మధుమేహులు తమ దాహార్తి తీర్చుకోవచ్చని సూచిస్తున్నారు.

డయాబెటిక్‌తో బాధపడేవారు వారి షుగర్ లెవెల్స్ పెరగకుండానే హైడ్రేట్‌గా ఉండేందుకు ఇంటి నుంచే కొన్ని సహజసిద్ధమైన, ఆరోగ్యకర కూలింగ్ డ్రింక్స్ తయారుచేసుకోవచ్చని డైటీషియన్ కవితా దేవ్‌గన్ చెబుతున్నారు. భోజనానికి ముందు ఈ సమ్మర్ డ్రింక్స్ తీసుకోవాలని న్యూట్రిషనిస్టులు సూచిస్తున్నారు. ఇక మధుమేహులకు అనువైన సమ్మర్ డ్రింక్స్‌ను పరిశీలిస్తే..



**సబ్జా సీడ్స్‌తో కొబ్బరి నీరు,చియా సీడ్ డ్రింక్,కోకుమ్ షర్బత్,మజ్జిగ, క్రాన్‌బెర్రీ జ్యూస్,వెజిటబుల్స్ జ్యూస్**

# స్ట్రాబెర్రీస్, ద్రాక్ష తినేముందు ఇలా చేయండి..!

స్ట్రాబెర్రీస్, ద్రాక్ష సీజన్ ప్రారంభం కావడంతో వీటిని చాలా మంది ఆస్వాదిస్తుంటారు. అయితే వీటిని తినే ముందు కొన్ని జాగ్రత్తలు పాటించాలని వీటిని సరైన రీతిలో శుభ్రం చేయకుండా తీసుకుంటే గొంతు నొప్పి సహా పలు ఇన్ఫెక్షన్లు వెంటాడతాయని ఆరోగ్య సంరక్షకులు చందర్ అస్రానీ చెబుతున్నారు.

ఈ పండ్లపై మిగిలిఉండే ఎరువులు, రసాయనాలను తొలగించేందుకు ఉప్పు నీటిలో 20 నిమిషాల పాటు నానబెట్టి ఆపై డ్రై క్లాత్‌తో తుడిచిన తర్వాతే వాటిని తీసుకోవాలని సూచిస్తున్నారు. వీటిని నిర్లక్ష్యం చేస్తే అస్వస్థతకు లోనయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.



# సమతుల ఆహారమే.. మన ఆరోగ్యానికి హామీ

మన ఆరోగ్యానికి సమతుల ఆహారమే హామీ ఇస్తుంది. రోజువారీ భోజనంలో అన్నంతోపాటు ఐదు రకాల రంగురంగుల కూరగాయలను సమపాళ్లలో తీసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఇలా చేస్తే తినే పళ్లాన్నే కాకుండా మన జీవితాన్నీ రంగులమయం చేసుకోవచ్చు, ఆరోగ్యంగా బతికేయొచ్చు.



### క్యారట్లు

128 గ్రాములు తీసుకోవాలి. వీటిలో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. రోజువారీగా అవసరమైన ఎ విటమిన్‌లో 119 శాతం దీన్నుంచి లభిస్తుంది. క్యాన్సర్ నివారణకు వీటిలో ఉండే బీటా కెరోటిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ దోహదపడుతుంది.



### పాలకూర

30 గ్రాములు తీసుకోవాలి. రోజువారీ విటమిన్ ఎ అవసరంలో 16 శాతం లభిస్తుంది. అలానే విటమిన్ కె 120 శాతం అందుతుంది. క్యాన్సర్ ముప్పును పాలకూర తగ్గిస్తుంది.



### బ్రకోలిజి

91 గ్రాముల బ్రకోలి నుంచి రోజువారీ విటమిన్ కె 77 శాతం లభిస్తుంది. విటమిన్ సి 90 శాతం అందుతుంది. అదనంగా ఫోలేట్, మాంగనీస్, పొటాషియం కూడా లభిస్తాయి. ఇది కూడా క్యాన్సర్ ముప్పును తగ్గిస్తుంది. గుండెజబ్బులకు సంబంధించిన ఇన్‌ఫ్లమేటరీ కారకాలను నియంత్రిస్తుంది.



### పచ్చి బటానీలు

160 గ్రాముల బటానీల్లో 9 గ్రాముల ఫైబర్, 9 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది. ఎ, సి, కె విటమిన్లు, రిబోఫ్లెవిన్, థయామిన్, నియాసిన్ లాంటి బి కాంప్లెక్స్ విటమిన్లు, ఫోలేట్ సమృద్ధిగా ఉంటాయి. జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి, ట్యూమర్ల ముప్పు తగ్గడానికి పచ్చి బటానీలు దోహదపడతాయి.

# వ్యాయామంతో తగ్గనున్న స్ట్రోక్ ముప్పు

మెదడుకు అకస్మాత్తుగా రక్త సరఫరాలో అడ్డంకులు ఏర్పడినప్పుడు స్ట్రోక్ ముప్పు తలెత్తుతుంది. రక్తసరఫరాలో బ్లాకేజ్ (ఇస్కిమిక్ స్ట్రోక్), బ్లీడింగ్ (హమరేజిక్ స్ట్రోక్) వంటి సమస్యలతో స్ట్రోక్ ముంచుకొస్తుంది. ఈ సందర్భాల్లో మెదడుకు ఆక్సిజన్, పోషకాల సరఫరా నిలిచిపోవడంతో మెదడు దెబ్బతినడం, మెదడు కణాలు దెబ్బతినడం జరుగుతుంది. స్ట్రోక్స్ ప్రాణాంతకమే కాకుండా దాని ప్రభావం మెదడు, శరీర అవయవాలపై తీవ్రంగా ఉంటుంది. ఇది స్ట్రోక్ ఎక్కడ తలెత్తింది, బ్రైన్ డ్యామేజ్ ఏ మేరకు జరిగిందనే దానిపై అది చూపే ప్రభావ తీవ్రత ఆధారపడి ఉంటుంది.

అయితే నిత్యం వ్యాయామం చేసేవారిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలతో పాటు స్ట్రోక్ ముప్పును కూడా నివారించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా మెదడు సహా శరీర భాగాలన్నింటికీ రక్తసరఫరా మెరుగుపడుతుంది. నిత్య వ్యాయామంతో స్ట్రోక్ ముప్పును తగ్గించే కారకాలను పరిశీలిస్తే..



**వ్యాయామంతో గుండె ఆరోగ్యం మెరుగు**
**బరువు నియంత్రణ**
**బీపీ నియంత్రణ**
**అదుపులో మధుమేహం**
**కొలెస్ట్రాల్ బ్యాలెన్స్**
**రక్త సరఫరా మెరుగుదల**
**వాపు ప్రక్రియకు చెక్**
**ఒత్తిడి మటుమాయం**
**నూతన కణాలతో రక్తసరఫరా మెరుగుదల**

# ఈ డీటాక్స్ డ్రింక్స్‌తో అందం, ఆరోగ్యం సొంతం

ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండాలని కోరుకోని వారంటూ ఉండరు. ఈ క్రమంలో డీటాక్స్ డ్రింక్స్‌కు విపరీతమైన ఆదరణ పెరుగుతోంది. ఆధునిక జీవనశైలిలో ఒత్తిడితో చిత్తయ్యే రోజుల్లో శరీరంలో పేరుకుపోయే వ్యర్థాలను బయటకు పంపే ప్రక్రియ డీటాక్స్ డ్రింక్స్‌తో సాధ్యం కావడంతో వీటిని తీసుకునేందుకు పలువురు ఆసక్తి చేపుతున్నారు.

డీటాక్సిఫికేషన్ ప్రక్రియలో శరీరానికి సహకరించేందుకు మనం తీసుకునే ఆహారంలో మార్పులు తప్పనిసరని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. డీటాక్సిఫికేషన్ ప్రక్రియలో శరీరంలోని కీలక అవయవాలు శుభ్రం అవుతాయి. వందల ఏండ్లుగా డీటాక్సింగ్‌ను ఎందరో అనుసరిస్తున్నారని, ఇది ప్రాచీన థెరఫీ అని మ్యాగీ పనెల్ తన బుక్ ది డిటాక్స్ కుక్‌బుక్ అండ్ హెల్త్ ప్లాన్‌లో రాసుకొచ్చారు.

డీటాక్స్ జీర్ణ వ్యవస్థను శుభ్రం చేయడంతో పాటు శరీరం నుంచి వ్యర్థ పదార్ధాలను విసర్జించడంలో సహకరిస్తుంది. ఈ క్రమంలో డీటాక్స్ డ్రింక్స్ ఆదరణ పొందుతున్నాయి. శరీరం నుంచి వ్యర్థాలను తొలగించకుంటే అది కడుపుబ్బరం, గ్యాస్, తలనొప్పి, మలబద్ధకం, చర్మ సమస్యల వంటి పలు ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. రోజూ డీటాక్స్ డ్రింక్స్ తీసుకోవడం ద్వారా బరువు తగ్గడం, జీవ క్రియల వేగం పెరగడం, జీర్ణశక్తి మెరుగవడం వంటి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి. ఇక ప్రతిరోజూ మనం ఎలాంటి డీటాక్స్ డ్రింక్స్ తీసుకోవచ్చంటే..



**దానిమ్మ జ్యూస్,నిమ్మ, మింట్‌తో కొబ్బరి నీళ్లు,డీటాక్స్ పసుపు టీ,తేనె, నిమ్మ, అల్లం టీ ,ఆరెంజ్, క్యారెట్, అల్లం డీటాక్స్ డ్రింక్**
**లెమన్, మింట్ డ్రింక్,కీరా, మింట్ డ్రింక్,పింక్ సాల్ట్, అల్లం డీటాక్స్ వాటర్,జీరా వాటర్**

# ఫోలేట్.. తీసుకుంటున్నారా?

ఫోలేట్‌ను విటమిన్ బి9 అని కూడా పిలుస్తారు. రోజువారీ పనులు, గర్భిణిగా ఉన్న సమయంలో పిండం అభివృద్ధిచెందడంలో, తల్లి రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయులు తగినమోతాదులో ఉండటంలో ఫోలేట్ కీలకపాత్ర పోషిస్తుంది. ఇది తక్కువగా ఉంటే నాడులకు సంబంధించిన రుగ్మతలు వస్తాయి. మెదడు పనితీరు మందగిస్తుంది. ఫోలేట్ వివిధ ఆహార పదార్థాల నుంచి సహజంగానే లభిస్తుంది. ఇక విటమిన్ సప్లిమెంట్లు, ఫోర్టిఫైడ్ ఆహారాల్లో మాత్రం దీన్ని ఫోలిక్ యాసిడ్ రూపంలో జతచేస్తారు. అయితే, సహజమైన ఫోలేట్‌లా కృత్రిమ ఫోలిక్ యాసిడ్ శరీరంలో కలిసిపోదని కొందరి అభిప్రాయం.

కాబట్టి మనం తినే ఆహారంలోనే ఫోలేట్ ఎక్కువగా ఉన్నవాటిని ఎంచుకోవడం మంచిది. పాలకూర, తోటకూర, అవకాడో, పచ్చిబటాణీలు, బ్రసెల్స్ స్ప్రౌట్స్, బ్రకోలి, ఆవకూర, టమాటాలు, నారింజ, పల్లీలు, అంగూర్లు, పొప్పడి, అరటి పండ్లు, పచ్చసొనతో కూడిన గుడ్లు, జంతు మాంసంలో తినదగిన అవయవాలు (ఆర్గాన్ మీట్స్)



మొదలైన వాటిలో ఫోలేట్ దొరుకుతుంది. అయితే సేంద్రియమైనవి, హానికరమైన పురుగుమందుల అవశేషాలు లేని పదార్థాలు ఎంచుకోవాల్సి ఉంటుంది.

# ఈ ఆహారంతో ఫ్యాటీ లివర్ ముప్పునకు చెక్



ఆధునిక జీవనశైలితో మద్యం సేవించే వారితో పాటు మద్యం తీసుకోని వారిలోనూ (నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్) ఫ్యాటీ లివర్ సమస్య పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. లివర్‌లో అధికంగా కొవ్వు పేరుకుపోవడం ద్వారా ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ పరిస్థితి నివారించడం, నియంత్రించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది.

ఫ్యాటీ లివర్ వ్యాధి ముప్పును తగ్గించేందుకు ఆరోగ్యకర ఆహారాన్ని జీవనశైలిలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఆహారంలో ముఖ్యంగా పాలకూర వంటి యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ వంటి విటమిన్స్, మెగ్నీషియం వంటి మినరల్స్ అధికంగా ఉండే ఆకుకూరలు అధికంగా తీసుకోవాలి.

ఇవి లివర్‌లో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంతో పాటు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను నియంత్రిస్తాయి. ఇక ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే సాల్మన్, మాక్‌రెల్, సార్డినెస్ వంటి ఫ్యాటీ ఫిష్‌లు లివర్‌లో ఫ్యాట్ లెవెల్స్, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఒమెగా 3 ఆమ్లాలు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. ఇక ఒలెరుపిన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ కూడా లివర్ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఇక ఈ పది ఆహారాలను డిన్నర్‌లో తీసుకోవడం ద్వారా ఫ్యాటీ లివర్‌ను నియంత్రించవచ్చు..

**ఆకుకూరలు ఫ్యాటీ ఫిష్ ఆలివ్ ఆయిల్ నట్స్, సీడ్స్ అవకాడో వెల్లుల్లి బెర్రీస్‌జి గ్రీన్ టీ పసుపు తృణధాన్యాలు**




# తుడా ఛైర్మన్ ఇస్తే తిరుపతిని తీర్చిదిద్దుతా

## "అనిమిని రవి నాయుడు"

## తిరుపతిని గొప్పగా తీర్చిదిద్దాలన్నదే తన లక్ష్యమంటున్న యువ నాయుడు

## తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర తెలుగు యువత కార్యక్రమాల కో-ఆర్డినేటర్ "అనిమిని రవినాయకుడు" "నేటిధాత్రి ఎడిటర్" కట్టా రాఘవేంద్రరావుతో పంచుకున్న విషయాలు ఆయన మాటల్లోనే....

- ఏపిలోనే తిరుపతి నెంబర్ వన్ చేస్తా.
- తిరుపతి పట్టణం సుందరీకరిస్తా.
- అంతర్జాతీయ నగరం సరసన నిలబెడతా!
- తెలుగు దేశం పార్టీ అంటే నాకు ప్రాణం.
- సీఎం. చంద్రబాబు నాయుడు రాజకీయ దైవం.
- మంత్రి లోకేష్ నాయకత్వం ఇష్టం.
- పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తా.
- లోకేష్ పాదయాత్రకు సమన్వయ కర్తగా పని చేశా.
- 150 మంది వాలంటీర్లతో పాదయాత్రను సమన్వయం చేశా.
- 18 నెలల పాటు లోకేష్ పాదయాత్రలో కొనసాగా.
- వైసిపి నిర్భంధాలను ఎదుర్కొన్నాను.
- 57 కేసులు నమోదు చేశారు.
- అడుగడుగునా అడ్డుకున్నారు.
- వైసిపి నేతలు భయపెట్టారు. బెదిరించారు.
- ఆర్థిక మూలాలు దెబ్బ తీశారు.
- అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేశారు.
- ఎన్ని రకాలుగా వేధించాలో అన్నీ చేశారు.
- నేను అదరలేదు...బెదరలేదు.
- తెలుగుదేశం జెండా వీడలేదు.
- ఎక్కడికీ పారిపోలేదు.
- తెగించి నిలబడ్డాను.
- పార్టీ కోసం ప్రాణాలు పణంగా పెట్టాను.

హైదరాబాద్,నేటిధాత్రి:

నాకు తెలుగుదేశం పార్టీ అంటే ప్రాణప్రదం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాకు రాజకీయ దైవం. మంత్రి లోకేష్ నాయకత్వం ఆదర్శం. ఆయనంటే ఎంతో ఇష్టం. గౌరవం. నా పార్టీకి, వారి నాయకత్వానికి జీవితాంతం సేవ చేయడమే నా కర్తవ్యం. బాధ్యత. ఐదేళ్ల కాలం పాటు ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నాను. పార్టీని నా వంతు శక్తి వంచన లేకుండా కాపాడడంలో కృషి చేశాను. అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ నుంచి కూడా ప్రశంసలు అందుకున్నారు. అందుకు ఎంతో సంతోషించాను. నాకు తిరుపతి అర్భన్ డెవలప్ మెంటు చైర్మన్ పదవి ఇస్తే తిరుపతిని అన్ని రంగాలలో అధ్భుతంగా తీర్చిదిద్దుతా...ఇది ఎంతో ఆత్మవిశ్వాసంతో, తిరుపతి మీద తనకున్న ప్రేమతో, అనుబంధంతో చెబుతున్నాను. తనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ అవకాశం కల్పిస్తే ఆంధ్రప్రదేశ్‌లోనే తిరుపతిని ఒక అద్భుతమైన పట్టణంగా రూపొందిస్తా...ఏపిలోనే నెంబర్ నగరంగా తీర్చిదిద్దేందుకు అహర్నిషలు కృషి చేస్తా...తిరుపతి నగరాన్ని గొప్పగా తీర్చిదిద్దుతా..అత్యంత సుందరమైన నగరంగా సుందరీకరిస్తా...అంతర్జాతీయ నగరాల సరసన నిలబెడతా...ఆ నమ్మకం నాకుంది. ఐదేళ్ల వైసిపి నిర్భంధ పాలనలో ప్రాణాలకు తెగించి తెలుగుదేశం జెండాను రెపరెపలాడించిన నాయకుల్లో ముందు వరసులో వున్నాను. ఈ ఐదేళ్ల కాలంలో ఏనాడు నిర్భంధాలనైనా లెక్క చేయలేదు. ఎవరికీ భయపడింది లేదు. నాపై వైసిపి ప్రభుత్వం ఎన్ని కేసులు నమోదు చేసినా బెదిరిపోలేదు. అదిరిపోలేదు. అడుగడుగునా వైసిపి నేతలు చేసిన బెదిరింపులకు భయపడలేదు. నిత్యం వైసిపి నేతలు అదిరించినా పారిపోలేదు. వైసిసిని ధైర్యంగా ఎదిరించాను. వైసిసికి వ్యతిరేకంగా పోరాటాలు చేశాను. అనేక ఉద్యమాలు చేపట్టాను. యువత పక్షాన పోరాటం చేశారు. తెలుగుదేశం పిలుపునిచ్చిన అనేక కార్యక్రమాల్లో పాలుపంచుకున్నాను. నాడు వైసిసి సృష్టించిన అడ్డంకులన్నీ చేధించుకుంటూ ఏపి మొత్తం పార్టీ బలోపేతం కోసం అనేక పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నాను. దాదాపు ఏపి మొత్తం అనేక ప్రాంతాల్లో కేసులు నమోదైనా సరే వైసిపి మీద పోరాటం ఆపలేదు. ఏ క్షణంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితులను కూడా మొక్కవోని ధైర్యంతో ఎదుర్కొన్నాను. అలాంటి నేను పార్టీ అధికారంలోకి రావడంతో తిరుపతి అర్భన్ డెవలప్ మెంటు చైర్మన్ పదవి ఇస్తే చేపట్టాలని, తిరుపతిని గొప్ప నగరంగా తీర్చిదిద్దాలని అనుకుంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ తనపై నమ్మకం వుంచి ఆ పదవి ఇస్తారని ఆశిస్తున్నానంటున్న తిరుపతికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు అనిమిని రవి నాయుడుతో నేటిధాత్రి ఎడిటర్ కట్టారాఘవేంద్రరావుతో పంచుకున్న ఆసక్తి కరమైన విషయాలు ఆయన మాటల్లోనే...

### పార్టీని మళ్లీ నిలబెట్టాల తెలుగుదేశం శ్రేణులందరూ అనుకున్నట్లే నా వంతు కృషి చేశాను.

తెలుగుదేశం జెండా తెలుగునాట ఎరగరాలని తాపత్రయపడ్డాను. మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలి, ఆయన స్వర్ణయుగ పాలన సాగాలని, నవ్యాంధ్ర రూపు దిద్దుకోవాలని కోరుకున్నాను. అందుకే లోకేష్ నాయకత్వం కోసం ముందడుగు వేశాను . అడుగడుగునా ఎదురౌతున్న అవాంతరాల దాటుకుంటూ వెళ్లాను. అనేక అవమానాలు భరించాను. వేధింపులు తట్టుకున్నాను. ఇటు అను నిత్యం ఐదేళ్లపాటు అనునిత్యం ఏదో ఒక రూపంలో పోరాటం చేశాను. అటు లోకేష్ పాదయాత్ర విజయవంతం కోసం నిర్విరామ కృషి చేశాను. ఐదేళ్లపాటు అష్టకష్టాలు ఎదురైనా ఓర్చుకున్నాను. గుండె నిబ్బరంతో తెలుగుదేశం జెండా రెపరెపలాడించడంలో ముందున్నాను. తెలుగుదేశం పార్టీకి మళ్లీ పూర్వ వైభవం వస్తుందని బలంగా నమ్మిన వారిలో నేను ఒకడిని. పార్టీని నా కుటుంబంకంటే ఎక్కువగా ప్రేమించాను. భవిష్యత్తు తెలుగుదేశందే అని క్యాడర్‌లో ఆత్మవిశ్వాసం నింపాను. వారిలో ఆశలు చిగురింపజేశాను. క్యాడర్‌కు ధైర్యం నూరిపోశాను. మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, అమరావతి రాజధానితో తెలుగు నేల పులకించి పోవాలని అకుంఠిత దీక్షతో పనిచేశాను. పార్టీ కోసం మూడు సంవత్సరాల పాటు కఠోరశ్రమ చేశాను. పార్టీ కోసం అహర్నిషలు పనిచేశాను. పద్దెనమిది నెలలు కుటుంబాన్ని కూడా చూడకుండా పార్టీకోసం పనిచేశాను. తెలుగుదేశం పార్టీ సైనికుడిగా కర్తవ్య దీక్షా దక్షతను నిర్వర్తించాను. తెలుగుదేశం పార్టీకి క్రియాశీలకంగా పనిచేస్తున్నాను. తెలుగుదేశం పార్టీకి చెందని విద్యార్థి విభాగంలో మొదలైన విద్యార్థి రాజకీయ ప్రస్థానం తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తున్నాను. లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వాలెంటీర్ కోఆర్డినేటర్‌గా లోకేష్ మన్ననలు పొందాను. సుమారు 120 మంది కోఆర్డినేటర్లతో కలిసి లోకేష్ పాదయాత్రను విజయవంతం చేసేందుకు నా వంతు కృషి చేశాను.

### కేవలం లోకేష్ పాదయాత్ర సమయంలోనే నా మీద వైపిపి ప్రభుత్వం 8 కేసులు నమోదు చేసింది.

గత ఐదేళ్ల కాలంలో సుమారు 57 కేసులు నమోదు చేశారు. అలిపిరి పోలీస్ స్టేషన్‌లో 11 కేసులున్నాయి. తిరుపతి వెస్ట్ పోలీస్ స్టేషన్‌లో 9, తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో 4, తిరుచానూరులో 6, చంద్రగిరిలో 4, చిత్తూరులో 2,గూడూరులో 2, తూళ్లూరులో 2, తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో 7, విజయవాడ సిటీ సత్యనారాయణ పురంలో 1, పెద్దకాకానిలో 1, శ్రీకాకుళంలో 1, రేణిగుంటలో 2, గాజుల మాండ్యంలో 1, శ్రీకాళహస్తి టౌన్‌లో 2, పుంగనూరులో 1, వెంకటగిరిలో ఒకటి, నాయుడు పేటలో 1 ఇలా కేసులు ఎదుర్కొన్నాను. నారాలోకేష్ యువగళంలో భాగంగా నమోదైన కేసులు వివరాలు తిరుపతిలో మూడు పోలీస్‌స్టేషన్లలో కలిసి 3 కేసులు, నూజివీడులో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు, ఉ ంగటూరు నియోజకవర్గం నిడమ్రులో హత్యాయత్నం కేసు, భీమవరంలో 2 హత్యాయత్నం కేసులు, ఆదోనిలో ఒక కేసు నమోదు చేశారు. ఇలా నా మీద కేసులు నమోదు చేసి, ఇబ్బందులకు గురిచేశారు. నా ఆర్థిక మూలాలు దెబ్బతీయాలని కుట్ర చేశారు. ఆ ఆత్మాభిమానం, ఆత్మవిశ్వాసం మీద దెబ్బ కొట్టాలని చూశారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు అనేక ఉద్యమాలు, పోరాటాలు చేశాను. గత ప్రభుత్వాన్ని అడుగడుగునా ఎదుర్కొన్నాను. ఉద్యోగ నోటీఫికేషన్ల కోసం నేను చేసిన పోరాటం సంచనలం సృష్టించింది. జగన్ కల్తీ మద్యం మీద అనేక పోరాటాలు చేశాను. ఏపిలో మత్తు, మాదకద్రవ్యాల వ్యాప్తిని అరికట్టాలని ఉద్యమాలను చేశాను. యువత మత్తుకు బానిసలు కావొద్దని అనేక చైతన్య కార్యక్రమాలు చేపట్టాను. అప్పటి ప్రభుత్వంపై విరుచుకుపడేవారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానిచెప్పి జగన్ మోసం చేయడాన్ని ఎండగడుతూ అనేకసార్లు ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించాను. యువ ఓటర్లలో చైతన్యం నింపే కార్యక్రమాలు అనేకం చేపట్టాను.

### ఓటు విలువ, కొత్తగా ఓటరు నమోదు వంటి అనేక కార్యక్రమాలలో విస్తృతంగా పాలుపంచుకున్నాను.

యూనివర్సిటీ విద్యార్థులకు సదస్సులు నిర్వహించాను. సామాజిక సేవ కార్యాక్రమాలు అనేకం చేపట్టాను. .గత ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు ఇవ్వకపోవడంతో డిగ్రీ పట్టాలతో పల్లిపొట్లాలు కట్టుకోవాలా? అంటూ అనేక నిరసన క్యార్యక్రమాలు చేపట్టాను. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి, ప్రజలకు మళ్లీ చేరువ కావడానికి కృషిచేశాను. అలాంటి నాకు తిరుపతి అర్భన్ డెవలప్ మెంట్ అధారిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని కోరుకుంటున్నాను. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, లోకేష్ నాయకత్వానికి తోడుగా నిలుస్తూ, భవిష్యత్తు తెలుగుదేశం పార్టీని కంచుకోటలా మార్చేందుకు నిరంతరం కృషి చేస్తాను. భవిష్యత్తులో తిరుపతిలోనే కాదు, ఏపిలో తెలుగుదేశం పార్టీకి ఎదరు లేకుండా, మరింత పటిష్ట పర్చేందుకు దోహడపడతాను. తుడా చైర్మన్‌గా నాకు అవకాశం కల్పిస్తే ఏపిలోనే ది బెస్ట్ సిటీగా తిరుపతిని తీర్చిదిద్దేందుకు అహర్నిషలు కృషి చేస్తాను . పార్టీ కోసం పనిచేసిన వారికే పదవులు అని ప్రకటించిన సిఎం. చంద్రబాబు నాయుడు తనను పరిగణలోకి తీసుకోవాలని వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999